కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 21 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 321 పేజీలు 9, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు



కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగింపు 2




## కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి 2

# దోపిడీని ప్రశ్నిస్తే... హత్యలు చేయిస్తారా?

### రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడి విచారణకు ప్రభుత్వం ఆదేశం

- రాజలింగ మూర్తి హత్య వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారు
- మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోషం
- రాజలింగమూర్తి హత్య కేసుపై ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారిస్తాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మండిపాటు
- కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపణ
- కేసులు ఆపేస్తే 10 లక్షలు ఇస్తామని వెంకటరమణారెడ్డి ఆఫర్: మృతుడి భార్య ఆరోపణలు





గండ్ర వెంకట రమణారెడ్డే హత్య చేయించాడని మృతుడి భార్య ఆరోపణలు

అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారు

హైదరాబాద్ ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్): జయశంకర్ భూపాలపల్లిలో సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్య తీవ్ర కలకలం రేపుతోంది. లింగమూర్తి హత్య ఘటనను తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ హత్యపై సీబీసీఐడీ ఎంక్వైరీ వేయాలని నిర్ణయించింది. మేడిగడ్డ అవినీతిపై పోరాడుతున్నందుకే లింగమూర్తిని హత్య చేసారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. మరోవైపు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఆయన అనుచరులే రాజలింగమూర్తిని చంపారని మృతుడి భార్య, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తన అనుచరుల ..మిగతా 2లో

## మంత్రి కోమటికి రెడ్డికి మతి భ్రమించింది

బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు : గండ్రా వెంకటరమణారెడ్డి 2




# ఎన్నిక ఏదైనా విజయం మనదే

### ఎన్‌డిఎ పక్ష సమావేశంలో ప్రధాని మోడీ
### ఎన్‌డిఎ నేతలకు బీజేపీ మధ్యాహ్న విందు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): ఎన్నిక ఏద్కైనా ఇక ఎన్‌డిఎదే విజయమని, ఎక్కడా తగ్గేది లేదని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. బెంగాల్ కావచ్చు, బీహార్ కావచ్చు, కేరళ అయినా విజయం తమ కూటమిదేనని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా ప్రమాణ స్వీకారం ముగిసిన తర్వాత ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశం జరిగింది. అలాగే బీజేపీ ఎన్డీయే నేతలకు ప్రత్యేక విందు ఏర్పాటుచేసింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అలాగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టడంతో ఆ రాష్ట్ర సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారానికి, ఎన్డీయే పక్షాల సీఎంల సమావేశానికి హాజరుకాలేదు. ఈ సమావేశంలో ప్రభుత్వాల పనితీరు ప్రధాని మోదీ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎం రేఖాగుప్తా, డిప్యూటీ సీఎం పర్వేష్ సాహెబ్ సింగ్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కొత్తగా సీఎం, డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టిన ఈ ఇద్దరినీ ఎన్డీయే పక్షాల సీఎంలు, డిప్యూటీ సీఎంలు అభినందించారు. ఆ తర్వాత బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా, ప్రధాని మోదీ మాట్లాడారు. అభివృద్ధి అజెండాపై ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే మోడీ ఎక్స్‌లో ..మిగతా 2లో

# రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు



చేపల పులుసు తిని తెలంగాణకు ద్రోహం చేసిన కేసీఆర్
దక్షిణ తెలంగాణ ఎడారి కావడానికి కాంగ్రెస్ కారణం
మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిన మొదటి ద్రోహి కేసీఆరే అని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. దక్షిణ తెలంగాణ ఏడారి కావడానికి మొదటి కారణం కాంగ్రెస అయితే రెండో కారణం బీఆర్ఎస్ అని విమర్శించారు. చేపల ..మిగతా 2లో

# బీఆర్ఎస్‌లో మిగిలేది తండ్రి కొడుకులే!

### కేసీఆర్ చెప్పినంత మాత్రాన కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతుందా
### కేసీఆర్ ఇంకా పగటి కలలుకంటున్నాడు : పీసీసీ చీఫ్



నిజామాబాద్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): కేసీఆర్ చెప్పినంత మాత్రాన మా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లా అని అని పీసీసీ చీఫ్ బీ. మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. నిజామాబాద్‌లో మీడియాతో ..మిగతా 2లో

# అసెంబ్లీకి వెళ్లాలని జగన్‌ను ప్రజలు ఎన్నుకున్నారు



ఇంట్లో కూర్చుని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు
అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయండి
ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారా లేదా
వైసీపీకి సవాల్ విసిరిన పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల

విజయవాడ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): అసెంబ్లీకి వెళ్లే అంశంపై వైసీపీ పాలసీ ఏంటో చెప్పాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారా ..మిగతా 2లో

## పవన్ వస్త్రధారణపై మోడీ కామెంట్స్

ఇప్పుడే హిమాలయాలకు వెళ్లే సమయం రాలేదని వ్యాఖ్య
ఢిల్లీ సీఎం ప్రమాణ కార్యక్రమంలో ఆసక్తికర సంఘటన



న్యూఢిల్లీ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): దేశ రాజధాని హస్తినలో ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఎపి డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ వేష ధారణ చూసి ప్రధాని మోడీ ఆశ్య పోయారు. సన్యాసం పుచ్చుకుని హిమాలయాలకు వెళుతున్నారా అంటూ చమత్కరించారు. ఢిల్లీ సీఎం ప్రమాణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి ..మిగతా 2లో




## కేంద్రం కుట్రలపై పోరాటానికి భట్టి పిలుపు

యూనివర్సిటీల వ్యవస్థను రిమోట్ ద్వారా నడపాలనుకుంటున్న కేంద్రం
జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో కేంద్రం పై భట్టి విసుర్లు

తిరువనంతపురం,ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): యూనివర్శిటీలపై కేంద్రం కుట్రలపై కలిసి పోరాడుదామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేరళ తిరువనంతపురంలోని జాతీయ ఉన్నత విద్యా సమ్మేళనంలో పాల్గొన్న ఆయన విద్యావ్యవస్థను ఢిల్లీ నుంచి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేరని మండిపడ్డారు. రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించాలన్నారు. విద్యా, ఆరోగ్య ..మిగతా 2లో

# బీఆర్ఎస్ హయాంలోనే జల దోపిడీకి శ్రీకారం



కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు చాలన్న ఘనుడు కేసీఆర్
శ్రీశైలం, సాగర్‌లను ఏపీకి అప్పగించి చోద్యం చూశారు
నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారు
బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంపై మండిపడ్డ ఉత్తమ్ కుమార్

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసదని విమర్శించారు. నీటి పారుదల రంగాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత బీఆర్ఎస్ దేనని కమీషన్ల కక్కుర్తితో అధిక వడ్డీకి వేల కోట్లు అప్పులు తెచ్చారని ఆరోపించారు. అప్పుల నుంచి బయట పడేందుకు తాము ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎస్ఎల్ బీసీ టన్నెల్ ను పదేళ్లు పూర్తిగా పడుకోబెట్టారని ఆరోపించారు. లక్షా 85 వే లకోట్లు ఖర్చు చేసి ఎకరాకు నీళ్లివ్వలేదన్నారు ఉత్తమ్. సగం పూర్తయిన ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదు.. విభజన చట్టం అమలు కోసం కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించా మన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ..మిగతా 2లో



## మంత్రి కోమటిరెడ్డికి మతి భ్రమించింది

### బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు : గండ్రా వెంకటరమణారెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు.. బీఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు అని మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో గండ్రా వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోందని అన్నారు. ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, హరీశ్‌రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్థానిక భూవివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని ఎఫ్ఐఆర్ కూడా నమోద్కెందని వివరించారు. కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారని అని వెంకట రమణారెడ్డి తెలిపారు. ఈ హత్యపై సీబీఐ, సీఐడీ విచారణను కాంగ్రెస్ నేతలు కోరుతున్నామన్నారు. ఎలాంటి విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదని తేల్చిచెప్పారు. మేడిగడ్డపై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారని.. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి.. రౌడీ షీట్ కూడా ఉందన్నారు. బీఆర్ఎస్‌పై, నాపై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి మతి భ్రమించిందని తెలిపారు. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని, అని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు.. బీఆర్ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా కోమటిరెడ్డి నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌ను హత్య చేశారని ఆరోపించారు. వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు. ఆయన నోటికి మొక్కాలి, పోలీసులు నిష్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలని ఆయన కోరారు.

## కోర్టుకు హాజరైన రేవంత్ రెడ్డి

నాంపల్లి ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, బేగంబజార్ పీఎస్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం మూడు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు, భారాస ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్ ఛైర్మన్ తిరుపతి వర్మ తెలిపారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు మార్చి 23కి వాయిదా వేసింది.

## బీఆర్ఎస్ హయాంలోనే జల దోపిడీకి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి...



మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ, భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించు కోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదని ఉత్తమ్ విమర్శిం చారు. ఈక్రమంలోనే శ్రీశైలం ప్రాజెక్టును ఏపీకి అప్పగిస్తామని 2021-22లో బీఆర్ఎస్ ఒప్పుకుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. నాగార్జున సాగర్ శ్రీశైలం ప్రాజెక్టుల్ని బోర్డుకు అప్పగిస్తామని 2021లో బీఆర్ఎస్ ఒప్పుకుందన్నారు. 2023 నవంబర్ లో సాగర్ ను ఏపీ ఆక్రమించింది. ఏపీ ఆక్రమణ తర్వాతే సాగర్ సీఆర్పీఎఫ్ ఆధీనంలోకి వెళ్లిందన్నారు. ఉమ్మడి ఏపీలో శ్రీశైలం నుంచి రోజు 4.2 టీఎంసీలు తీసుకెళ్లారని చెప్పారు ఉత్తమ్. రాష్ట్రం వచ్చాక బీఆర్ఎస్ హయాంలో రోజూ 9.6 టీఎంసీలు దోచుకెళ్లారని ఆరోపించారు ఉత్తమ్. కృష్ణా నీళ్లను ఏపీకి దోచి పెట్టినందుకే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఓడిరచారని విమర్శించారు. హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా కాదు.అసలు దేనికి పనికి రాదన్నారు. తెలంగాణ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడుతామని వ్యాఖ్యానించారు.ఏపీ నీళ్ల దోపిడికి పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జగన్ దోస్తీ కోసం రాయలసీమ లిఫ్ట్, పోతిరెడ్డిపాడు వదిలేశారని చెప్పారు. పదేళ్లలో శ్రీశైలం నుంచి ఔట్ సైడ్ బేసిన్ 1200 టీఎంసీలు తరలించారని వ్యాఖ్యానించారు. తెలంగాణకు 550 టీఎంసీలు రావాల్సి ఉన్నా 298 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత కేసీఆర్ దేనని విమర్శించారు. కేసీఆర్ అసమర్థత,చేతగాని తనం వల్లే పాలమూరుకు నీటి కష్టాలు వచ్చాయన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కనీసం టెలిమెట్రీ పరికరాలు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లు పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని విమర్శించారు. మేడిగడ్డ కూలితే ఒక్క పిల్లరే కూలిందని వాదిస్తున్నారు. వాళ్లే కట్టారు,వాళ్లే దోచుకున్నారు వాళ్లే కూలగొట్టారు. కాళేశ్వరం అప్పులు తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ భారమే. పాలమూరుకు వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకు నిళ్లివ్వలే. నీళ్ల కోసం కాదు బీఆర్ఎస్ నేతలు జేబులు నింపేందుకు కట్టారు. కృష్ణా నీళ్లలో ఏపీ దోపిడిని కేంద్రానికి వివరించాం. కృష్ణా జలాల వాటా విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతోంది. ఏపీ నీళ్ల దోపడిలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఉత్తమ్ అన్నారు.

# దోపిడీని ప్రశ్నిస్తే హత్యలు చేయిస్తారా?

మొదటి పేజీ తరువాయి...

ద్వారా నడిరోడ్డు మీద తన భర్తను హత్య చేయించారన్న రాజలింగ మూర్తి భార్య సరళ ఆరోపించారు. అన్ని ఆపేస్తే పది లక్షల రూపాయలు ఇస్తామని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారని తెలిపారు. మేడిగడ్డ కేసు గెలుస్తామని అక్కస్సుతో తన భర్తను దారుణంగా హత్య చేయించారని అన్నారు. కొత్త హరిబాబు రేణిగుంట్ల సంజీవ్ బుర్ర చంద్రయ్య, బుర్ర కొమురయ్య రేనిగుంట్ల కొమురయ్య మరికొంతమంది కలిసి హత్య చేశారని సరళ ఆరోపించారు. ఇప్పటికే భూపాలపల్లి ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు రాజలింగమూర్తి బంధువులు చేరుకున్నారు. కాగా బైక్‌పై వెళ్తున్న రాజలింగమూర్తిని ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి హత్య చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై గతంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుపై లింగమూర్తి కేసు వేశారు. ఆ ఫిర్యాదుతో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుతో పాటు ఐదుగురిపై కేసు నమోదు అయ్యింది. దీంతో పాటు భూపాలపల్లిలో వెంకటేశ్వర





స్వామి గుడి నిర్మాణంపై మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై రాజలింగమూర్తి కేసు వేశారు.సామాజిక కార్యకర్త రాజలింగమూర్తి హత్యపై సీబీసీఐడీతో విచారిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఈ హత్యపై పోలీసుల విచారణ జరుగుతోందని దోషులను 24 గంటల్లోనే పట్టుకుంటామని తెలిపారు. రాజలింగమూర్తి కేసును ఫాస్ట్రాక్ కోర్టులో విచారణ జరిపిస్తామని చెప్పారు. రాజలింగమూర్తిని గండ్ర వెంకట రమణా రెడ్డి హత్య చేయించారని ఆరోపించారు. దీని వెనక కేసీఆర్, కేటీఆర్, హరీష్ ఉన్నారని ఆరోపించారు. మీరు తెలంగాణలో ఎలా పుట్టారో అర్థం కావడం లేదని ఆక్రోశం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. హత్యా రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదు. బీఆర్ఎస్ నేతలు హత్యా రాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. దోపిడీని ప్రశ్నిస్తే హత్య చేసే స్థాయికి దిగజారారని తెలిపారు. సామాజిక కార్యకర్త రాజలింగ మూర్తి హత్యను ఖండిస్తున్నాను అని అన్నారు. మేడిగడ్డ అక్రమాలపై రాజలింగమూర్తి కోర్టులో పోరాడుతున్నాడని తెలిపారు. నీళ్లు పోసుకుని పెట్రోల్ అని చెప్పి అమాయకులు చనిపోవడానికి హరీష్ కారణం అయ్యారని దుయ్యబట్టారు. దోపిడీ బయట పడుతుందని హత్యలు చేస్తారా అంటూ ఫైర్ అయ్యారు. అడ్వకేట్ వామన రావును హత్య చేసిన వాళ్ళకే కేసీఆర్ టికెట్ ఇచ్చారన్నారు. హరీష్ రావు మానవత్వం ఉన్న మనిషేనా అని ప్రశ్నించారు. రాజలింగమూర్తి హత్యను డైవర్ట్ చేసేందుకు హరీష్ రావు కృష్ణా నీళ్ల గురించి మాట్లాతున్నారన్నారు. స్కాముల గురించి ప్రశ్నిస్తే చంపేస్తారా, 15 నెలల నుండి కేసీఆర్ ఎవరికైనా కనిపించాడా. కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని కేసీఆర్‌కు ఎలా తెలుసు, ఐదుగురు ఎమ్మెల్యేలు ఉన్నా ప్రతిపక్ష నాయకుడిగా భట్టి ఒంటరి పోరాటం చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.మాజీ కౌన్సిలర్ భర్త రాజలింగమూర్తి హత్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. హత్యకు కారకులను వెంటనే పట్టుకోవాలని పోలీసులను ఆదేశించామని తెలిపారు.

## కేంద్రం కుట్రలపై పోరాటానికి భట్టి పిలుపు




మొదటి పేజీ తరువాయి...

రంగాల్లో రాష్ట్రాల నిర్ణయాలను కేంద్రం గౌరవించాలన్నారు. రాష్ట్రాల పరిపాలన విభాగాలే కాదు. దేశ పురోగతికి జీవనాడులని భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రం యూనివర్శిటీల్లో రాష్ట్రాల పాత్రను తొలగించాలని చూస్తోంది. నియామకాల నుంచి అడ్మిషన్ల వరకు రాష్ట్రాలకు హక్కు లేకుండా చేసే కుట్ర చేస్తోంది. ప్రజలకు వ్యవస్థలకు సరిపోయే విద్యాసంస్థలను రాష్ట్రాలే నిర్మించుకుంటాయి. ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి పోలిక ఉండదు. సొంత నిర్ణయాలు లేకుండా నాణ్యమైన విద్యను ఏ రాష్ట్రం అందించలేదు. రాష్ట్రాలు ఒక ఉమ్మడి లక్ష్యంతో ఐక్యమైనపుడు కేంద్రం తప్పక వినాలి. ఒక రాష్ట్ర విద్యార్థుల నాడి ఆ రాష్ట్రానికి తెలుస్తుంది అని భట్టి అన్నారు.

## ఎన్నిక ఏదైనా విజయం మనదే

మొదటి పేజీ తరువాయి...



కూడా ఇదే పోస్ట్ చేసారు. ఇక ఎన్నిక ఏద్కెనా తమదే విజయమని అన్నారు. ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. ఏపీలో అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయి.. రాజధాని అమరావతి పనులు స్థితిగతులను మోదీ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఏపీ అభివృద్ధికి కేంద్రం నుంచి అన్ని విధాలా తోడ్పాటు ఉంటుందని చెప్పగా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు చెప్పినట్లు సమాచారం. ఓవైపు ఏపీలో కూటమి నేతల మధ్య విబేధాలు ఉన్నాయంటూ కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైసీపీ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తున్నారు. ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం వేదికగా ఈ విమర్శలకు ప్రధాని మోదీ చెక్ పెట్టినట్లు తెలుస్తోంది. వేదికపై పవన్ కళ్యాణ్, చంద్రబాబుతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇద్దరితో చమత్కరించిన మోదీ మిగతా ఎన్డీయే నేతలతో పోలిస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. దీంతో కూటమి మధ్య ఎలాంటి పొరపచ్చాలు లేవనే విషయం స్పష్టమైంది.

## పవన్ వస్త్రధారణపై మోడీ కామెంట్స్

మొదటి పేజీ తరువాయి...

అమిత్ షా, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటు ఎన్డీయే పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల కీలక నేతలు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ దీక్షలో ఉండటంతో ప్రత్యేక దుస్తులతో ఈ కార్యక్రమంలో కనిపించారు. ప్రధాని మోదీ వేదికపైకి రాగానే అక్కడున్న నేతలను పలకరించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు నమస్కరించుకుంటూ ముందుకుసాగిన మోదీ. పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రాదారణ చూసిన మోదీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్దామనుకుంటున్నావా అంటూ చమత్కరించారు. మోదీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలాంటిదేమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి. వాటిని చూసుకో అంటూ మోదీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకు సాగిన మోదీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి, ప్రత్యేకంగా మాట్లాడటంపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోదీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే వేదికపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పీఎం మోదీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. సినీ నటుడిగా దేశ వ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న పవన్ కళ్యాణ్, రాజకీయంగానూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు.

## బీఆర్ఎస్‌లో మిగిలేది తండ్రి కొడుకులే!

మొదటి పేజీ తరువాయి...

మాట్లాడుతూ, కేసీఆర్‌కు పగటి కలలు కనడం అలవాటుగా మారి పోయిందని, ఆయన శాశ్వతంగా విశ్రాంతి తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని సూచించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తాలేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. 'ఫామ్ హౌజ్‌లో విశ్రాంతి తీసుకునే కేసీఆర్‌కు,అభివృద్ధిని పరుగులెత్తించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోలికేంటని' అంటూ మండిపడ్డారు. ప్రజలు తమ వెంటే ఉన్నప్పుడు, కాంగ్రెస్ బలంగా కొనసాగుతున్న సమయంలో, గ్రాఫ్ తగ్గిపోతుందన్న అభిప్రాయం అసత్యమని ఖండిరచారు. ఫామ్ హౌజ్‌లో కూర్చొని పెన్ను, పేపర్ తీసుకుని గ్రాఫ్ గీస్తే, కాంగ్రెస్ పార్టీకి మద్దతు తగ్గిపోతుందా? అంటూ కేసీఆర్‌ను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 56 శాతం బీసీలు తమ వెంటే ఉన్నారని, ఏడాదిలో 56 వేల ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ సహా పలు కీలక హామీలను అమలు చేసినట్లు వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో, కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిపోతుందనే వాదన నమ్మశక్యం కాదని స్పష్టం చేశారు. కేసీఆర్ గ్రాఫ్ పూర్తిగా కిందపడిపోయి, ఫామ్ హౌజ్‌కే పరిమితం అయిపోయిందని వ్యాఖ్యానించారు. 'నీ అల్లుడు, బిడ్డ హరీష్ రావు, కవితలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. ఇదే మీ పార్టీ పరిస్థితిని అర్థమయ్యేలా చేస్తుంది' అంటూ కేసీఆర్‌కు చురకలంటించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అదృశ్యం అవుతుందని, ఆ పార్టీలో తండ్రి, కొడుకు మాత్రమే మిగిలిపోతారని గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.



## రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు

మొదటి పేజీ తరువాయి...

పులుసు, బిర్యానీలు తిని తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. వాస్తవానికి తెలంగాణకు 575 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా..కేసీఆర్ 299 టీఎంసీ లకే ఓకే చెప్పారని, ఈ విషయాన్ని తాను ఆధారాలతో సహా బయటపెట్టానని అన్నారు. దీనిపై ఇప్పటి వరకు కేసీఆర్ సమాధానం చెప్పలేదని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రారంభం కాకపోవడానికి కారకులెవరని బండి సంజయ్ ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో మొదట గళమెత్తిందే బీజేపీ అని, అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయించినా కేసీఆర్ అబద్దాలు చెప్పారని అన్నారు. నల్లగొండ, ఖమ్మం, పాలమూరు జిల్లాలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ నాయకులు కండ్లు మూసుకొని కూర్చున్నారని మండిపడ్డారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడే ట్లు కరువయ్యారని, ఇక పార్టీ ఎక్కడుంటుందని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎ స్ చీకటి మిత్రులని అన్నారు. ఢిల్లీకి వెళ్లి కాంప్ర మైజ్ అయ్యారనని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండేందుకే అభ్య ర్థులను నిలబెట్టకుండా కేసీఆర్ లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికి కేందప్రభుత్వం నిధులు ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. రైతులను అన్నివిధాలా కేంద్రం ఆదుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ స్కీంల్లో ఎన్ని అమలు చేస్తున్నారో దమ్ము ఉంటే చర్చకు సిద్ధమా అని బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. వాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు, గ్రాంట్లపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి సిద్ధమా అని ఛాలెంజ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపై రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరచి పోయి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ చిల్లర మాటలు ఇక ఆపు అని హెచ్చరించారు. రేవంత్ మాటలను ప్రజలు మెచ్చడం లేదని అన్నారు. రేవంత్ తన వైఖరి మార్చుకోవాలని బండి సంజయ్ సూచించారు.



## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

### కాలేశ్వరం పై విచారణ జరుపుతున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్

### కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగింపు

హైదరాబాద్ ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న విచారణ కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జరుగుతున్న విచారణ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ గడువును మరో 2 నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించిన కమిషన్, ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది.



## అసెంబ్లీకి వెళ్లాలని జగన్‌ను ప్రజలు ఎన్నుకున్నారు

మొదటి పేజీ తరువాయి...

లేదా చెప్పాలన్నారు. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇంట్లో కూర్చొని ప్రెస్ మీట్‌లు పెట్టడానికి కాదు ప్రజలు మీకు ఓట్లు వేసిందని విమర్శించారు. దమ్ముంటే తమ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. వైసీపీ నేత బొత్స సత్యనారాయణపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు ఖాళీగా ఉన్నది ఎవరో, రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా తిన్నది ఎవరో రాష్ట్ర ప్రజానీకానికి తెలుసని విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వైసీపీపై వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. బొత్స సత్యనారాయణ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుందని ఆక్షేపించారు. నమ్మి అధికారం ఇస్తే ఖాళీగా ఉన్నదెవరో తెలుసునని విమర్శించారు. ఐదేళ్లలో ఎలాంటి పని చేయకుండా రాష్ట్ర సంపదను పందికొక్కుల్లా దోచుకుతిన్నారని ఆరోపించారు. ఐదేళ్లు కుంభకర్ణుడి లెక్క నిద్ర పోయారని ఎద్దేవా చేశారు. అధికారం అనుభవిస్తూ ఖాళీగా కూర్చున్నారని మండిపడ్డారు. పార్టీ పాలసీకి, తండ్రి ఆశయాలకు విరుద్ధంగా బీజేపీకి దత్తపుత్రుడిగా మారారని విమర్శించారు. ప్రజల సంపదను ప్యాలెస్‌కు మళ్లించుకున్నారని విమర్శించారు. ఐదేళ్లు ఖాళీగా ఉండి ఎన్నికల ముందు సిద్ధం అంటూ బయటకు వచ్చారని తెలిపారు. ఐదేళ్లు పని చేయకుండా ఖాళీగా ఉన్నారని తెలిసి ప్రజలు మిమ్మల్ని పనికి రాకుండా చేశారని మండిపడ్డారు. 151 సీట్ల నుంచి వైసీపీని 11 సీట్లకు ప్రజలు పరిమితం చేశారని, అయినా కూడా మీ వైఖరీలో మార్పు రావడం లేదని విమర్శించారు. చివరకు ప్రతిపక్ష హోదా లేకుండా ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు. మిర్చి రైతుల కష్టాలపై వైసీపీ కంటే ముందుగానే కూటమి ప్రభుత్వాన్ని తాము ప్రశ్నించామని తెలిపారు. రేట్ల హెచ్చుతగ్గులపై రైతు నష్టపోకుండా రూ.5 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి పెట్టాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని నిలదీశామని అన్నారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పెట్టుబడి సహాయం రూ.20 వేలను వెంటనే అమలు చేయాలని తాము డిమాండ్ చేశామన్నారు. ప్రతి నెల కూటమి హామీలపై ఏపీ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నామని గుర్తుచేశారు. అసెంబ్లీలో అడిగే అవకాశం కాంగ్రెస్ పార్టీకి లేదు కాబట్టి, 11 సీట్లతో అసెంబ్లీకి వెళ్లే అవకాశం మీకుంది కాబట్టి, వైసీపీని శాసన సభకు వెళ్లాలని డిమాండ్ చేశామన్నారు. రైతుల పట్ల కూటమి నిర్లక్ష్యాన్ని సభ వేదికగా ఎండగట్టాలని వైసీపీని అడిగామని అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూనే, వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వెళ్లాలని కోరితే ప్రజల పక్షాన నిలబడాలని అడిగితే, వ్యక్తిగత అజెండా అంటూ వైసీపీ నేతలు భుజాలు తడుముకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. ప్రజలకు సమాధానం చెప్పకుండా దాటవేయడం మీ అవివేకానికి నిదర్శనమని ఆక్షేపించారు. మళ్లీ మళ్లీ వైసీపీని అడుగుతూనే ఉంటామని స్పష్టం చేశారు.

# చత్రపతి శివాజీ కబడ్డీ టోర్నమెంట్ విజేతగా గోకవరం

## విజేతలకు నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేసిన కంబాల





**గోకవరం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, చత్రపతి శివాజీ ఫాలోవర్స్ పర్యవేక్షణలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీన అంగరంగ వైభవంగా ప్రారంభించిన, కబడ్డీ టోర్నమెంట్ బుధవారం రాత్రి ముగిసింది. ఫైనల్ పోటీలు పోటా పోటీగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి, క్రీడాకారులు, ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, ఈ పోటీలను వీక్షించారు. తొలిత చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం, స్వాతంత్ర్య పోరాటంలో చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ప్రతి ఒక్కరు అవలంబించుకోవాలని సూచించారు. ఫైనల్ పోటీల్లో చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్, గంగంపాలెం టీమ్లు పోటీ పడగా, చత్రపతి శివాజీ మహారాజ్ వారియర్స్ గోకవరం టీమ్ విజేతగా నిలిచింది. పోటీల్లో క్రీడాకారుల స్ఫూర్తిని మెచ్చి మొదటిలో విజేతలకు కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన, నగదు బహుమతి కన్న ఎక్కువ నగదును ప్రకటించారు. విన్నర్స్ కన్న ఫైనల్ వరకు పోరాడి ఓడినా టీమ్లకే ఎక్కువ ప్రైజ్ మనీని అందజేశారు. మొతటి విజేత గోకవరం టీమ్ కి 25 వేలు, రెండవ విజేత గంగంపాలెం టీమ్ కి 32,333, మూడో విజేత ఫజిల్లాబాదు టీమ్ కి 26,333 నాలుగోవ విజేత బావోజీపేట టీమ్ కి 20,333 రూపాయలు నగదు బహుమతితో పాటు ట్రోపీలను కంబాల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే బెస్ట్ రైడర్ సాయి కుమార్ (గోకవరం), రెండు వేలు, బెస్ట్ డిఫెండర్ నాని (గంగంపాలెం) రెండు వేలు, బెస్ట్ ఆల్ రౌండర్ బాలు (ఫజీల్లాబాద్ )రెండు వేలు, అలాగే క్వాటర్ ఫైనల్స్ లో రన్నింగ్ టీమ్స్ కామరాజుపేట, శ్రీరంగపట్నం, గాదెలపాలెం, తుంగపాడు టీమ్లకు ఒక్కొక్కరికి 6,250 చొప్పున 25 వేల నగదు బహుమతి, ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రామసేన సభ్యులు వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, సతీష్, నరేష్, గణేష్, బీజేపీ దళిత యువత, తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి రెండు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే



**మౌలాలి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీకి చెందిన ఓ.షణ్ముక్ అనే నిరుపేద అనారోగ్య బాధితునికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 2 లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ తో కలిసి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సహాయాన్ని పొందాలని సూచించారు. ప్రభుత్వం నుంచే కాకుండా తన బి ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా కూడా అనేకమంది నిరుపేదలకు వైద్యం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, జెట్టా కిషోర్, నేమూరి మహేష్ గౌడ్, నిరంజన్ చారి, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కోరుకొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రాజనగరం శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం రాజానగరం మండలం కానవరం గ్రామంలో సచివాలయం నందు సిబ్బందిని, విద్యావంతులను కలిసి రేపు 27 న జరిగే ఉభయ గోదావరి జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి పార్టీ బలపరిచిన పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టభద్రులను నేరుగా కలిసి కరపత్రం అందజేసి ఓట్లను అభ్యర్థించారు. వీరి వెంట జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు, ప్రజలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ పట్ల రియల్టర్ అసోసియేషన్ హర్షం

## తుది గడువును పొడిగించాలి



**తార్నాక, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజులో 25 శాతం రాయితీ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ స్వాగతిస్తుందని ఈ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నరసయ్య పేర్కొన్నారు. గురువారం తార్నాకలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ లేఔట్లలోని ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం చేసుకోవడానికి ఇది ఒక సదా అవకాశమని ఆయన తెలిపారు. ఆనాటి ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయంతో చిన్న మధ్యతరగతిరియల్టర్లు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, ఈ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఆర్థిక భారాల నుంచి రియల్టర్లు బయటపడటానికి అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. గ్రామపంచాయతీ లేఔట్ యాజమానుల తో పాటు సేల్ డీడ్ ఉండి దరఖాస్తు చేసుకున్న ఫ్లాట్ యజమానులు కూడా ఎల్ఆర్ఎస్ చేసుకోవాలని ఆయన కోరారు. ఎల్ఆర్ఎస్ చెల్లించడానికి తుది గడువును మార్చి 31 గా కాకుండా మరొక నెలపాటు పొడిగించాలని నరసయ్య డిమాండ్ చేశారు. వ్యాపారాలు లేకుండా రియాల్టర్లు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని కొత్త సమయం ఇవ్వడం మూలంగా ఆర్థికంగా వెసులుబాటు చేసుకొని చెల్లించడానికి సమయం కావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు కాకునూరు సుధాకర్, విక్రం, రాకేష్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ జ్యోత్స్న కు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు



**రామంతపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రామంతపూర్ మాజీ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంధం జ్యోత్స్న జన్మదినం సందర్భంగా గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గంధం జ్యోత్స్న రాబోయే కాలంలో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశించిన లక్ష్యాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంధం జ్యోత్స్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్ఐసిలో భోజన విరామ సమయంలో సమ్మె




**గోకవరం, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** దేశ వ్యాప్తంగా జీవిత భీమా సంస్థలో విధులు నిర్వహిస్తున్న మూడు,నాలుగు తరగతుల ఉద్యోగులు ఎల్ఐసి కార్యాలయం ఆవరణంలో గురువారం ఒక గంట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరం బ్రాంచ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కే.మురళీకృష్ణ ప్రసాద్, కార్యదర్శి ఎం.రవీంద్ర విలేకరులతో మాట్లాడుతూ జీవిత భీమా సంస్థలో అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఒక గంట సమ్మె చేశారు.జీవిత భీమా సంస్థలో ఖాళీగాఉన్నక్లాస్ 3,4 ఉద్యోగ నియమకాలు తక్షణమే చేపట్టాలని, అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కి వెంటనే గుర్తింపు ఇవ్వాలని,1995 పెన్షన్ సదుపాయం అందరికీ కల్పించాలని కోరారు. 1996 నోటిఫికేషన్ ప్రకారం నియామకంచేసినఅభ్యర్థులకు పెన్షన్ సదుపాయం తక్షణమే కల్పించాలని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 100 శాతం పెంపు దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకమని, ప్రభుత్వ రంగ ఎల్ఐసిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇన్సూరెన్స్ చట్ట సవరణ బిల్లు వ్యతిరేకిస్తామని, ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు చేయాలని,తమ డిమాండ్ లకు కేంద్రం వెంటనే పరిష్కారం చేసి తక్షణమే విదేశీ పెట్టుబడి విధానం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి జి రాధాకృష్ణ, కోశాధికారి డి లీలా కృష్ణ,ఈ లక్ష్మి,పద్మలత,అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య వధూవరుల వేదిక అధ్యక్షులుగా గ్రంధి గణేష్



**కోరుకొండ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అనుబంధ సంస్థ ఆర్యవైశ్య వధూవరుల వేదిక కమిటీ ఉపాధ్యక్షులుగా కోరుకొండ గ్రామానికి చెందిన ఓలేటి సూర్యనారాయణ మూర్తి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం జరిగింది. తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కంచర్ల బాబి ఆధ్వర్యంలో అన్నవరంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు. వధూవరుల పరిచయ వేదిక జిల్లా ప్రెసిడెంట్ గా దివాన్ చెరువు గ్రామానికి చెందిన గ్రంధి గణేష్ గుప్తా, అదేవిధంగా కోరుకొండ గ్రామానికి చెందిన రజిని కన్వీనర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఓలేటి సూర్యనారాయణ మూర్తికి స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా భావం కలిగిన సూర్యనారాయణ మూర్తి ఆర్యవైశ్య సంఘం నాయకుడుగా వాసవి క్లబ్ కోరుకొండ మండలానికి అధ్యక్షునిగా ఎన్నో సేవలందించారని పలువురు గుర్తు చేశారు.

# గ్రేటర్ ఎన్నికల్లో... యువజన కాంగ్రెస్ నేతలకుక టికెట్లు ఇవ్వాలి

## ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో కష్టపడిన యోజన కాంగ్రెస్ నాయకులకు టికెట్లు కేటాయించాలని ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు వరుణ్ పటేల్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, యువజన కాంగ్రెస్ నాయకులంతా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు,గత మూడు రోజులుగా శిక్షణ శిభిరంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్రింద స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులకు వివరించాలని తెలిపారు.

# మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా జహంగీర్

## నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షుడు షేక్ గౌస్



**ముస్తాబాద్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షుడు షేక్ గౌస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జహంగీర్ ను జిల్లా అధ్యక్షునిగా నియమించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా జాతీయ అధ్యక్షునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గత 30 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ప్రజా జీవితంలో ఉన్నానని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, బ్రతుకుదెరువు కోసం ఎడారి దేశం వెళ్లి అక్కడికి వచ్చిన మన దేశ కార్మిక సోదరులకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై స్పందిస్తూ అక్కడి ప్రభుత్వంతో పోరాటం చేశానని పేర్కొన్నారు. మన ప్రాంతానికి వచ్చిన తర్వాత కూడా అదే పోరాటాన్ని నిత్యం కొనసాగిస్తున్నానన్నారు. మన జిల్లా ప్రజల పక్షాన ప్రజా హక్కులకు ఎక్కడ భంగం కలిగినా ప్రజల గొంతుకై పోరాటం చేస్తానని వెల్లడించారు. పీడిత ప్రజల పక్షాన వారి హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేస్తానని తెలియజేశారు. నాకు సహకరించిన మండల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# డస్ట్ బిన్ల దొంగలను పట్టుకోండి

## పోలీసులకు ఫిర్యాదు చేసిన ఉప్పల్ జిహెచ్ఎంసి




**ఉప్పల్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం పాల్పడాలని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డిప్యూటీ కమిషనర్ ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉప్పల్ సర్కిల్ లో ఉప్పల్ మైన్ రోడ్, హబ్సిగూడ మెయిన్ రోడ్, రామంతాపూర్ మెయిన్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లు గుర్తు తెలియని వ్యక్తులతో అపహరించుక పోయినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం, ప్రజల ఆరోగ్య పరిస్థితులని ఉద్దేశించి డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసినట్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. జనవరి11 తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు జరిగిన ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ప్రకారం డస్ట్ బిన్లు దొంగతనం అయినట్లు అడ్మినిస్ట్రేషన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు.డస్ట్ బిన్ల దొంగిలించబడటం వల్ల జిహెచ్ఎంసి కి ఆర్థిక నష్టంగా భావిస్తున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు. డస్ట్ బిన్ల దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ పోలీసులకు జిహెచ్ఎంసి అధికారులు ఫిర్యాదు చేశారు.

# రాంకో సిమెంట్ కు... భూములు అమ్ముకున్నా ఉద్యోగం రాలేదు

## హామీ ఇచ్చి ఎగ్గొట్టిన సిమెంట్ కంపెనీ యాజమాన్యం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండలంలోని కలవటాల గ్రామ సమీపంలో నిర్మించిన రాంకో సిమెంట్ పరిశ్రమలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని గురువారం నాడు నిరుద్యోగులు కోరారు. రాంకో సిమెంట్ పరిశ్రమ ఏర్పడితే తమ బతుకులు బాగుపడతాయని నిరుద్యోగులు ఆశతో ఎదురు చూశారు. కానీ వాళ్ళ ఆశలు అడియాశలై పోయాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రైతులు తమ భూములను రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ పరిశ్రమకు అమ్ముకుంటే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని అనుకున్న అవేమి ఫలించలేదని రైతు కుటుంబాలు అనుకున్నది ఒక్కటి ఇక్కడ జరగబోయింది మరొకటి అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారు భూములు కోల్పోయిన రైతు కుటుంబంలోని నిరుద్యోగులకు ఖచ్చితంగా ఉద్యోగాలు కల్పించాలని రైతులు మరొక్కసారి రాంకో సిమెంట్ యాజమాన్యం వారిని కోరుతున్నారు. రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభం దశలో కూడా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆనాడు సంస్థ ప్రతినిధులు అన్నట్లు స్థానిక నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారిని వారు డిమాండ్ చేశారు.

# దివంగత సిరిపురం యాదయ్యను నివాళులర్పించిన ఎల్.రమణ



**అంబర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సిరిపురం యాదయ్య వర్ధంతి సభ గురువారం ఓయూ చౌరస్తాలోని ఎన్సీసీ గేటు వద్ద నిర్వహించారు. సిరిపురం యాదయ్య స్మారక సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వర్ధంతి సభలో ఎమ్మెల్సీ ఎల్. రమణ ముఖ్య అతిథిగా హాజరై యాదయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యాదయ్య విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. సిరిపురం యాదయ్య స్మారక సమితి చైర్మన్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు, కన్వీనర్ డా.పుట్ట పాండురంగయ్య, కో కన్వీనర్ సిరిపురం ఉపేందర్, పగిడిమర్రి హరి,ఎస్. నర్సింగ్ రావు, సభ్యులు ప్రశాంత్, జయసింహ, శ్రీకాంత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఇంటి నిర్మాణ సామగ్రి అందజేత




**చింతూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** చింతూరు మండలం లోని కుమ్మురు గ్రామపంచాయతీ పరిధిలో గొర్లగూడెం గ్రామానికి చెందిన మడకం రామ్మూర్తి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది.కట్టుబట్టలతో కుటుంబం రోడ్డున పడింది. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జే.కే.ట్రస్ట్ ఛైర్మెన్ జమాల్ ఖాన్ బాధిత కుటుంబాన్ని సందర్శించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఇనుప పైపులు సిమెంట్ రేకులు మొత్తం 30 వేల రూపాయల విలువగల సామగ్రి అందజేశారు. అగ్ని ప్రమాదంలో అంతా కొల్పోయి తీవ్రంగా నష్టపోయిన కుటుంబానికి ఆయన భరోసా కల్పించారు. ఇంకా ఏదైనా నిర్మాణ ఖర్చులు, సామాగ్రి అవసరమైతే సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రియాజ్,రసూల్,షాజహాన్, గ్రామ పెద్దలు పాల్గోన్నారు.

# బాలికల వసతి గృహంలో...

### మరుగు దొడ్లకు తలుపులు బిగించండి

### బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి



**సిద్దిపేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకుల సరఫరా ఎలా ఉందని ఏదైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని అన్నారు. అలాగే మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హామీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనంతో పాటు స్నాక్స్ ఖచ్చితంగా అందించాలని అన్నారు. బాత్రూంలకు సరిగా డోర్స్ లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవిపై ఆగ్రహం వ్యక్తం చేసి బాలికల హాస్టల్లలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప ఉన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి: ఆరుగురి అరెస్ట్



**సిద్దిపేట, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్రిము స్యాల గ్రామంలో బుదెగం బాల్ రెడ్డి, వ్యవసాయ పొలం వద్ద కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2,107 రూపాయలు 5 మొబైల్ ఫోన్లు, 6 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు. చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారిలో జంగని రాజు, తురాయి కిషన్ గౌడ్, సారా జనార్ధన్, జంగని రవి,చామంతుల రమేష్,కంటే శ్రీనివాస్ అందరి నివాసం మద్రిముస్యాల. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, చేర్యాల పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.




తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరుడు సిరిపురం యాదయ్య 15వ వర్ధంతి కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు, న్యాయవాది దేవరుప్పల శ్రీకాంత్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్, బచ్చన్నపేట మాజీ ఎంపీపీ వేముల బాలరాజు,యువ న్యాయవాది సూరజ్ కుమార్ తదితరులు పాల్గొని యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

*–అంబర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):*

# ఫ్లై ఓవర్ కు ఇరువైపులా సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయరా

- ఇరుకు దారిలో నరకం చవి చూస్తున్న వాహనదారులు
- తక్కువ వెడల్పుతో రహదారి విస్తరణకు మార్కింగ్..?
- ఉన్నత స్థాయి, రాజకీయ ఒత్తిడిలే కారణమా..?



**అంబర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** హైదరాబాద్ -వరంగల్ జాతీయ రహదారి(163)పై చేపట్టిన అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న , ఫ్లై ఓవర్ కు ఇరువైపులా సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయడంలో సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గోల్నాక చర్చి నుండి చే నంబర్ మీదుగా అంబర్ పేట ముక్రం హెూటల్ వరకు రూ.467.55 కోట్లతో ఎన్ హెచ్ఎఐలోని ఆర్అండ్బీ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గత ఆరున్నర ఏండ్లుగా ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు జరుగుతూ తుది దశకు చేరుకున్నాయి. పై భాగంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు పూర్తయిన కింది భాగంలో పనులను ఇంకా పూర్తి చేయలేదు. ప్రధానంగా ఫ్లైఓవర్ ఇరువైపులా వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా సర్వీస్ రోడ్లను అభివృద్ధి పరచడంలో సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వానిబంధనల ప్రకారం జాతీయ రహదారులపై వంతెనల వద్ద 7.5 మీటర్ల మేర (25 అడుగులు) సర్వీస్ రోడ్డును అభివృద్ధి చేయాల్సి ఉంది. కానీ అంబర్ పేట గాంధీ బొమ్మ వద్ద ప్రస్తుతం సర్వీస్ రోడ్డు ఒక వైపు 10 అడుగుల లోపు, మరో వైపు 18 అడుగుల మేర మాత్రమే అందుబాటులో ఉంది. దీంతో అంబర్ పేట నుండి రామంతాపూర్ కు వెళ్లే దారి ఇరుకుగా మారి అక్కడ నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతూ వాహనదారులు నరకం చవిచూడాల్సి వస్తుంది. ఈ ప్రాంతంలో ఉదయం నుంచి రాత్రి వరకు ఇరుకు దారిలో వాహనాలు ఒకదాని వెంట ఒకటి మెల్లగా రాకపోకలు సాగించాల్సి వస్తుంది. ఇక గోల్నాక వద్ద వంతెన దిగేచోట సల్వా గార్డెన్ వైపు సర్వీస్ రోడ్డు అందుబాటులో లేదు. ఆస్తుల సేకరణ జరగక పోవడంతో అక్కడ రహదారి నిర్మించలేని దుస్థితి. దీంతో ఉప్పల్ నుంచి కోఠి, చార్మినార్ వెళ్లే వాహనాలను అలీకేఫ్, గోల్నాక మీదుగా మళ్లించారు. ఇతర వాహనాలు కిలో మీటర్ల మేర తిరిగి ప్రయాణించాల్సి వస్తోంది. సర్వీస్ రోడ్లు లేని దృష్ట్యా, నిర్మాణం పూర్తయినా వంతెన ప్రారంభించడం లేదు. రహదారి అభివృద్ధి ప్రణాళిక (ఆర్డీపీ) ప్రకారం ఆస్తులకు మార్కింగ్ చేయకుండా జీహెచ్ఎంసీ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వల్లే ప్రస్తుతం ఈ దుస్థితి ఏర్పడిందనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఉన్నతస్థాయి, రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే సంబంధిత అధికారులు ఆర్డీపీ ప్రకారం కాకుండా తక్కువ వెడల్పుతో రహదారి విస్తరణకు మార్కింగ్ చేశారన్న ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి.

# విద్యార్థులలో పరిశీలనా శక్తి పెంపునకు కృషి

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి




**తాండూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తాండూరు మండలం జిన్గుర్తి తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా తమ పాఠశాల బాలికలతో కలిసి తాండూరు పట్టణ కేంద్రం సమీపంలోని యాలాల మండలం కోకట్ గ్రామ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రిన్సిపల్ సరస్వతి ఆధ్వర్యంలో ట్వినింగ్ స్కూల్ ప్రోగ్రామ్ కార్యకలాపాలలో బాలికలు పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు. ఇరు పాఠశాలల బాలికలు వ్యాసరచన, డ్రాయింగ్, క్రీడలు, కబడ్డీ, ఖో ఖో, తదితర సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. పైన సూచించిన కార్యక్రమాలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారని వెల్లడించారు. ప్రతిభ కనబరిచిన బాలికలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థినిలు తమ పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలతో పాటు ఇతర పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలను తిలకించడంతో బాలికలలో పరిశీలన శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల పరిశీలన అభివృద్ధికి ఈ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని వారు వివరించారు. విద్యార్థులలో సఖ్యత, స్నేహ భావం పెరుగుతుందని స్పష్టం చేశారు. విద్యాపరంగా నైపుణ్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ కలిసిమెలిసి ఉండే తత్వం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వినయ కుమారి, ఉపాధ్యాయులు సాయి చరణ్, నిశాంత్, సంతోష్, తదితర అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాను తనిఖీ చేసిన కార్పొరేటర్

### అందుబాటులో లేని వైద్యురాలు

### దవాఖానలో ఊర కుక్కల సంచారం



**అంబర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని పటేల్ నగర్ చౌరస్తాలో గల బస్తీ దవాఖానాను కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాను పరిశీలించిన కార్పొరేటర్ అక్కడ అత్యవసర సేవలకు కావలసినటువంటి మందులు లేవని, వైద్యురాలు గత మూడు రోజులుగా రావడం లేదని తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ ఆసుపత్రిలో ఉండగానే అక్కడ కుక్కలు సంచరిస్తూ కనిపించాయి. దీంతో బస్తీ దవాఖానా వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యంగా వైఖరి పై కార్పొరేటర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బస్తీ దవాఖానాలలో ప్రజలకు అన్ని రకాల మందులు, తగినంతమంది సిబ్బంది వైద్యులు అందుబాటులో ఉండేవారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలను పూర్తి నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. పటేల్ నగర్ బస్తీ దవఖానాలో వైద్యురాలు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోని పేద ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కార్పొరేటర్ కోరారు.

# మద్దూర్ ఎస్సై పై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇంత దౌర్జన్యమా
- భాదితుడు ఎల్లప్పను పరామర్శించిన ప్రజా సంఘాలు
- బాధితునికి అండగా ఉంటాం: సిపిఎం బృందం




**మద్దూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పిటీషన్ లేకుండ ఓ నిరు పేద వ్యక్తి ఎల్లప్ప పై విచక్షణా రహితంగా వ్యవహరించిన మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ పై ఉన్నతాదికారులు క్రమ శిక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని సీపీఎం నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ నెల 18 న ఉమ్మడి మద్దూరు మండలంలోని అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ గా చేసిన తన మూడు నెలల జీతం పైసలు రూ.9 వేలను అడిగినందుకు అదే గ్రామ మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి, ఎస్సై తో కలిసి రెండు పీఎస్ లకు తిప్పి చితక బాదాడని భాదితుడు ఆందోళన చేసిన నేపథ్యంలో గురువారం జిల్లా సిపిఎం బృందం ఆయన ఇంటికి చేరుకొని కుటుంబానికి ధైర్యం చెప్పారు. నడవలేని స్థితిలో ఉన్న బాధితునికి ప్రభుత్వము మెరుగైన వైద్యం అందించాలని గత నాలుగు నెలల కిందటనే తన భార్య చనిపోయిందని నలుగురు తల్లి లేని ఆడపిల్లలు ఉన్నారని, తనకు వృద్ధ తల్లి ఉన్నదని పని చేసిన డబ్బులను అడగితే ఇంత దారుణానికి పాల్పడడం దురదృష్ట కరమన్నారు. గ్రామంలో రాజకీయ కక్షతోనే రమేష్ రెడ్డి ఇలా చేయిస్తున్నాడని ఆయన నుంచి భాదితుడికి ప్రాణాపాయం ఉందని వెంటనే ఎస్సై ని విధుల నుండి తొలగించి గ్రామంలో వారకి రక్షణ ఉండేల ధైర్యం చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు గోపాల్, బల్ రామ్,అంజిలయ్య గౌడ్, సీపీఎం మండల కార్యదర్శి అశోక్, నాయకులు అరుణ్ కుమార్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి స్థలాల పరిశీలన

### మేడ్చల్ మల్కాజిగిరి

### జిల్లా కలెక్టరు గౌతం



**శామీర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి వివిధ మండలాలలో పరిశీలించిన భూ స్థలాల వివరాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమీషనర్ శశాంక కు వివరించారు. గురువారం ఎస్సీ, ఎస్టీ, బిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడానికి కూకట్ పల్లిలోని సర్వే నంబరు 1009 లోని హౌజింగ్ బోర్డు స్థలాల వివరాలను ప్లాన్ ప్రకారం వివరిస్తూ కమీషనరుకు వివరించారు. తరువాత కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం సర్వే నెం . 220 లోని20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కమీషనరు, కలెక్టరు పరిశీలించారు. అనంతరం కాప్రా మండలంలోని జవహర్ నగర్ లోని సర్వే నంబరు 12 లోని 20 ఎకరాల స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి గాను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డికి మ్యాప్ ల ద్వారా వివరాలను తెలియజేసారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డిఓ శ్యాంప్రకాష్, కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, కూకట్ పల్లి తహసీల్దారు స్వామి, కాప్రా తహసీల్దారు సుచరిత, కుత్బుల్లాపూర్ తహసీల్దారు, తదితరులు పాల్గొన్నారు.




దేశ రాజధాని ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఆర్యవైశ్యులు రేఖాగుప్తా కావడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. బాణ సంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పట్టణ అధ్యక్షుడు సంతోష్ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్యవైశ్య నాయకులు బిక్షపతి, విజయ్ కుమార్, చంద్రం, రమేష్, శ్రీనివాస్, నగేష్, నందం, సతీష్, నరేష్, పెంటయ్య, కృష్ణమూర్తి, అంజయ్య, బాలరాజు, భద్రయ్య, చంద్రం, శ్రీనివాస్, సుదర్శన్, నారాయణ, అమర్, రాజు, తిరుపతి,అన్న మట్ట వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

*–ముస్తాబాద్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):*

# కులగణన సర్వేను విజయవంతం చేయండి



**అంబర్ పేట, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడుత కులగణన సర్వేను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నేత రామ్మోహన్ బిసి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం గోల్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు విడత బిసి కుల గణన సర్వేకు జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. వివిధ కారణాలతో మొదటి విడత సర్వేలో సర్కిల్ పరిధిలోని కొంతమంది పాల్గొనలేదని, దీనిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 17వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రెండవ విడత సర్వేను చేపడుతుందని తెలిపారు. మొదటి విడత సర్వేలో తమ వివరాలను తెలుపని కుటుంబాలు రెండో విడతలో తమ వివరాలను అధికారులకు అందించాలన్నారు.అంబర్ పేట సర్కిల్ పరిధిలోని వార్డు కార్యాలయాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు వార్డు కార్యాలయాలకు వెళ్లి అధికారులకు తమ వివరాలను అందించి నమోదు చేసుకోవాలని రామ్మోహన్ సూచించారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లపై కొరడా

### ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్

### పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు



**పెబ్బేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ట్రాఫిక్? రూల్స్? పాటించని మూడు ఇసుక ట్రాక్టర్లను పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు గురువారం పట్టుకున్నారు. రెండు ట్రాక్టర్లను సీజ్? చేశారు. మూడు కేసులు నమోదు చేశారు. చాలా మంది ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదని గురువారం శాఖాపూర్ వై, రామాపూర్ ఇసుక రీచ్ ల వద్ద ఆయన వెహికిల్ చెకింగ్ చేశారు. అందులో మూడు ట్రాక్టర్లను ఆపగా అందులో ఇద్దరికి డ్రైవింగ్ లైసెన్సు లేదు, సరైన పత్రాలు చూపించకుండా ఇసుకను తరలిస్తుండటంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మరో ట్రాక్టరుకు సైతం ఎంవీ ఆక్ట్ ప్రకారం సరైన పత్రాలు చూపించకపోవడంతో ఆ ట్రాక్టరు డ్రైవరుపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, లేదంటే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంవీఐ వాహనదారులను హెచ్చరించారు.



నారాయణపేట జిల్లా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం మల్టీజోన్-2 ఐజిపి సత్యనారాయణ, జోగులాంబ జూన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహన్ ఐపిఎస్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ముందస్తు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. నారాయణపేట జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎలిప్యాడ్ నుండి పెట్రోల్ బంకు వరకు అక్కడి నుండి మెడికల్ కాలేజ్ వరకు రూట్ బందోబస్తుని పరిశీలించారు. విఐపి కాన్వాయ్ వెళ్లే సమయంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్ ఓపెనింగ్ పార్టీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

*–నారాయణపేట ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):*


# పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష



**నిజాంపేట్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎంపీడీవో సంగ్రామ్ మాట్లాడుతూ ఎంపిటిసి జెడ్పిటిసి పంచాయతీ ఎన్నికల ఉన్నందున ఎన్నికల నియమావళిని విచారిస్తూ పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. రానున్నది వేసవికాలం కాబట్టి గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దిశ నిర్దేశం చేశారు.

# గురుకులంలో 23వ తేదీన ప్రవేశ పరీక్ష

### కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి



**తాండూరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రం సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల యాలాల మండలం కోకట్ పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సరస్వతి ఈ సందర్భంగా మాట్లాడుతూ 5వ తరగతి ప్రవేశాలకు, 6,7,8,9, ఖాళీల భర్తీ గురించి ఈనెల 23వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ పరీక్షలకు ఇంతకుముందు ఆన్లైన్ పద్ధతిన దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. పరీక్ష సమయానికి సకాలంలో హాజరుకావాలని కోరారు. ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకే విద్యార్థులు పాఠశాలకు చేరుకోవాలని వెల్లడించారు. ఉదయం 11 గంటలకు పరీక్ష మొదలై, మధ్యాహ్నం ఒకటి గంట వరకు పరీక్షా సమయం ముగుస్తుందని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్ పత్రం తప్పనిసరి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వినయ కుమారి ఉన్నారు.

# మూడు రోజుల ధ్యాన శిక్షణ ప్రారంభం



**రామడుగు, ఫిబ్రవరి 19 (నిఘా న్యూస్):** హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని రామడుగు మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ధ్యానం ద్వారా సాధన చేసిన పిల్లలు తమ ప్రతిభను చూపారు. అనంతరం సంస్థ జోనల్ కో ఆర్డినేటర్ రమణారావు మాట్లాడుతూ ధ్యానం ద్వారా మన ప్రవర్తనలో, మనో వైఖరిలో దీర్ఘకాలిక మార్పు ఉంటుందన్నారు. ధ్యానం చాలా సులభమైన, సరళమైన, సమర్థవంతమైనదని, దీనిని ప్రతిరోజూ హాయిగా ఇంట్లోనే చేసుకోవచ్చని తెలిపారు. ధ్యానంతో విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని, వారి నడవడికలో జీవన శైలిలో మార్పులు వస్తాయని తెలిపారు. ధ్యానంతో అనవసరమైన ఆలోచనలు తగ్గి ప్రశాంతత చేకూరుతుందన్నారు. భావోద్వేగాలను, ఒత్తిడిని తగ్గించి నూతనోత్తేజం పొందవచ్చని, తద్వారా ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట జాతరలో మాదిగల చలివేంద్రం



**కీసర, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** కీసరగుట్ట మహాశివరాత్రి జాతరలో భక్తులకు అవసరార్థం మాదిగ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుకై స్థల పరిశీలన చేసిన కీసరగుట్ట దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మొరుగు ముత్యాలు మాదిగ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం మొదటిసారి ఈ జాతరలో మన ఆత్మగౌరవం మాదిగ కులంతో చలివేంద్రం ఏర్పాటు చేసి మన సేవా కార్యక్రమంతో ముందుకు సాగనున్నామని, ఈ విషయంలో అందరి సహకారం అవసరం కాబట్టి సమిష్టిగా ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యం ఆర్ పి ఎస్ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగ, ఉపాధ్యక్షులు కంచమీది సంతోష్ మాదిగ, సీనియర్ నేతలు బక్కని నర్సింగ్ రావు మాదిగ, ఎడ్ల బాలయ్య మాదిగ, చినింగని ఆనంద్ మాదిగ, చౌక్కాపురం నర్సింగ్ రావు మాదిగలు పాల్గొన్నారు.

# అజయ్ కు యువక్రాంతి సర్టిఫికెట్



**ధర్మపురి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో యువ క్రాంతి బునియది శిక్షణ శిబిరంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోద అజయ్ కుమార్ పాల్గొన్నారు. V.సోనియమ్మ కుటిరం పేరుతో మూడు రోజులపాటు యువ క్రాంతి శిక్షణ శిబిరన్ని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిక్షణ శిబిరంలో ఇటీవల ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన అజయ్ కుమార్ పాల్గొని యువ క్రాంతి బునియది శిక్షణ తీసుకొని సర్టిఫికెట్ పొందారు.ఈ అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అజయ్ దన్యవాదాలు తెలిపారు.రానున్నా రోజుల్లో యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ కార్యక్రమాలు,ప్రభుత్వ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకెళ్తానన్నారు.

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

### పట్టభద్రుల సమావేశంలో విప్ అడ్లూరి



**ధర్మపురి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రుల ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ధర్మపురి శాసనసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్లూరి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డికి పట్టభద్రుల ఓటర్లు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి మన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ధర్మపురి నియోజకవర్గ పట్టబద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి 2వ నెంబరు పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి నాయకులు ఓటు అడగడానికి వస్తే మా నియోజకవర్గానికి సంబంధించిన నేరెళ్లకు మంజూరైన నవోదయ పాఠశాలను బిజెపి ఎంపీ అరవింద్ తరలించకపోవాలని చూస్తున్నారని, మా ప్రాంతం అభివృద్ధి అవ్వడం ఎంపి అరవింద్ కి ఇష్టం లేదా అని బిజెపి నాయకులను ప్రశ్నించాలన్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఇంటింటికి గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రేపు ఉదయం ధర్మపురిలోని బ్రాహ్మణ సంఘంలో నిర్వహించే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచార సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం సి చైర్మన్ రూప్ల నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి అంజయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నర్సింహులు,నాయకులు దేవి జనార్ధన్, కాడే సూర్యనారాయణ, రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, డైరెక్టర్లు గంధం మహిపాల్, గంగారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి


### టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి





**చంద్రగిరి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పెద్ద రామాపురం, చిన్న గోర్పాడు,పెద్ద గోర్పాడు పంచాయతీలకు విచ్చేసిన టీడీపీ మహిళా నేత పులివర్తి సుధా రెడ్డికి మహిళలు గురువారం ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి, టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు.మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబురెడ్డి,టిడిపి మండల అధ్యక్షురాలు చాముండేశ్వరి విచ్చేసి మాట్లాడారు.కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి, ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,మీనా పాల్గొన్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డికి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, పంచాయతీలలో ఉన్న ఇతర సమస్యలను తెలుసుకుంటూ, మహిళల పొదుపు సంఘాలతో వారు ఏ విధంగా ఆర్థికంగా ఎదగవచ్చునో తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు మాసాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమానికి వచ్చిన మహిళలను పులివర్తి సుధా రెడ్డి ఆప్యాయంగా పలకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు వెళ్తుందని అన్నారు.చంద్రగిరి నియోజకవర్గంలో మహిళలకు స్వయం ఉపాధి కేంద్రంలో బ్యాగ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహిళలకు స్వయం ఉపాధి కింద ఉచిత టైలరింగ్, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అనంతరం పంచాయతీలోని సమస్యలు డ్రైనేజ్, వాటర్ ట్యాంక్,ఇంటి పట్టాలు, సీసీ రోడ్, కమ్యూనిటీ హాల్ ఇతర సమస్యలను మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి దృష్టికి మహిళలు తీసుకొచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయపాటి నాగరాజు నాయుడు, అనంతనేని బాలాజీ, బుల్లి నాయుడు, శ్రీనివాసులు, మోహన కృష్ణ, గౌతమ్, మందలపు వెంకటేష్ బాబు, గోకుల్, అరుణ, చంగల్రాయ రాయ నాయుడు, మాజీ ఎంపీటీసీ నాని,విశ్వనాథ నాయుడు, శ్రీధర్, రాజగోపాల్ నాయుడు,గిరి, చక్రవర్తి నాయుడు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట జాతరకు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూరకు ఆహ్వానం



**కీసర, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** కీసర గుట్ట దేవాలయంలో ఈ నెల 26వ తేదిన జరిగే మహా శివరాత్రి జాతర సందర్భంగా ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రెశ్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందచేసిన పాలకమండలి. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రెశ్ యాదవ్ మాట్లాడుతూ కీసర గుట్ట జాతర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిపించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పాలకవర్గం చూసుకోవాలని ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, ఘట్కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రే రాజేష్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో బోర్డుల తొలగింపు

### పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు



**సింగరేణి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** సింగరేణి (కారేపల్లి) మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలము సర్వేనెంబర్ 38లో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు కేటాయించిన స్థలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా గద్దెలు నిర్మించడంతో కారేపల్లి వివిధ కుల సంఘాల పెద్దలు అభ్యంతరం తెలపడంతో ప్రభుత్వ స్థలంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన బోర్డును గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడంతో కారేపల్లి గ్రామస్తులు జిల్లా అధికారులకు తెలపడంతో గురువారం సంఘటన స్థలానికి చేరుకొని స్థలాన్ని పరిశీలించి స్థలములో బోర్డు తొలగించిన వారిపై కారేపల్లి పోలీస్ స్టేషన్ లో, తహసిల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సంఘటనపై అసిస్టెంట్ జిల్లా బిసి కమిషనర్ ఈదయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని బీసీ హాస్టల్ నిర్మాణానికి మూడు కోట్లు మంజూరయ్య అని వర్క్ ఆర్డర్ వస్తే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్వే నెంబర్ 38 లో బీసీ హాస్టల్ కు కేటాయించిన స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిని గ్రామస్తులు అడ్డుకుంటామని అద్దె భవనాలలో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం హాస్టల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఈదయ, నరసయ్య తురక నారాయణ, శ్రీనివాస్, సాంబ, మురళి, రామస్వామి, కోటయ్య, సంపత్, రాంబాబు, నారాయణ కోటయ్య, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ కమ్యూనిస్టులను విమర్శించడం సిగ్గు చేటు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అదానీ ని తప్పించడానికే మోడీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సీపీఐ కౌన్సిల్ సమావేశం గురువారం కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో, జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా అభివర్ణించారు. మోడీ కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడనీ దుయ్యబట్టారు. అమెరికా భారత దేశపౌరులకి సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకపోవడం శోచనీయమన్నారు. ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందన్నారు. మోడీ విధానాలు భారతీయులకు అవమానకరంగా మారాయన్నారు. దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని నిందించారు. కేవలం తన పదవిని కాడుకోవడమే అన్నారు. దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేని కేసీఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నదని,ఎన్నికలసమయంలో ఆర్టీసీకార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందన్నారు. వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి, ఎన్నికల నిర్వహించి, ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చొక్కాలను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని,అటువంటి విధానాలను సమీక్షించుకుని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని సూచించారు. ఒక వేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు దానికి వ్యతిరేకంగా పోరాడుతారని హెచ్చరించారు. సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3 వేల ఎకరాలను ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సీపీఐ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం 25 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. పరికి చెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రా అధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని, ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామన్నారు. గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.మేడ్చల్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె. లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీ నారాయణ, సహదేవ్, నరేంద్ర ప్రసాద్, ప్రమీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి వేతనం 300 చెల్లించండి



**అరకు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అరకులోయలో గురువారం నిర్వహించిన పాడేరు అరకు క్లస్టర్ ఉపాధి సిబ్బంది శిక్షణ సమావేశంలో ముఖ్యఅతిథిగా అల్లూరి జిల్లా పీడి విద్యాసాగర్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులకు 300 రూపాయలకు తగ్గకుండా చెల్లించాలన్నారు. పారం పాండ్ జూన్ నెలలో ఇంకుడు గుంతలు ఫిబ్రవరి నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపీడీలు పవన్ శ్రీనివాస్ రెండు క్లస్టర్ల ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం మహిళ మృతి



**పెబ్బేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలం రంగాపురం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాపనపల్లి తిరుపతమ్మ (50) మృతి చెందారు.వివరాల్లోకి వెళ్తే రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ భర్త బాల వెంకటయ్య (50) బుధవారం పుల్గరజెర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేయడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లారు. గురువారం తిరిగి తమ స్వగ్రామానికి వచ్చి బస్సులో దిగారు.బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో కారు (TG08 6813) అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో, దీంతో ఆమె అక్కడిక్కకడే మృతి చెందింది. స్కార్పియో కారు నడుపుతున్న వారు ఎర్రవల్లి గ్రామానికి చెందిన వినోద్ గా పోలీసులు గుర్తించారు. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.మృతురాలి భర్త బాల వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం




**పెబ్బేరు, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు, కలెక్టర్, డీఈవో, ఎంఈవోలుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు.కలెక్టర్గా తేజస్విని, డీఈవోగా రేణుక, ఎంఈవోగా కీర్తి, ప్రధానోపాధ్యాయురాలుగా సాయి మానస పాఠశాలను సందర్శించి పరిశీలించడం, తనిఖీలు చేయడం ఆకట్టుకుంది. అలాగే పాఠశాల ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. పాఠశాల ఉపాధ్యాయునులు విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు రాధ, రాణి, సుమిత్ర, కమల, శాంత, భాగ్యచంద్రిక,భారతి,రాధ తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ స్టేట్ కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీ సీఎం గా ప్రమాణస్వీకారం చేసిన రేఖ గుప్తాకి మ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎందుకంటే రాష్ట్రాల రాజధాని అయినటువంటి ఢిల్లీ గద్ద పైన ఒక మహిళ సీఎం గా చేయడం అది మోడీతోనే సాధ్యం. భారతీయ జనతా పార్టీ మహిళలకు చేసిన కృషి అది మోడీ వలన సాధ్యమైనది నిజంగా మోడీ పాలనే ఢిల్లీ ప్రజలకు ఎంతో ఆనంద పరంగా ఉంటుంది. రాష్ట్ర రాజధా ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ గుప్తా ప్రశాంత్ గుప్తా శ్రీను నరేందర్ గుప్తా శ్రావణ్ గుప్తా రాజలక్ష్మి గుప్తా కాశమ్మ జాన్వి హేమలత మొదలైన మహిళలు పాల్గొన్నారు.

*-మెట్టుగూడ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):*

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం




**హబ్సిగూడ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈనెల 21వ తేదీ శుక్రవారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ హబ్సిగూడ గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో హబ్సిగూడ హరిజన బస్తి, పి అండ్ టీ కాలనీ, కాకతీయ నగర్( పార్ట్) విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ కమ్యూనిస్టులను విమర్శించడం సిగ్గు చేటు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** అదానీ ని తప్పించడానికే మోడీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సీపీఐ కౌన్సిల్ సమావేశం గురువారం కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లోని పొట్లూరి నాగేశ్వరరావు భవన్ లో, జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, మోదీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా అభివర్ణించారు. మోడీ కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడనీ దుయ్యబట్టారు. అమెరికా భారత దేశపౌరులకి సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించకపోవడం శోచనీయమన్నారు. ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందన్నారు. మోడీ విధానాలు భారతీయులకు అవమానకరంగా మారాయన్నారు. దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని నిందించారు. కేవలం తన పదవిని కాడుకోవడమే అన్నారు. దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి చేసిన వ్యాఖ్యలు సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యంపై చిత్తశుద్ధి లేని కేసీఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని కమ్యూనిస్టుల గురించి




మాట్లాడే హక్కు లేదన్నారు. ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నదని,ఎన్నికలసమయంలో ఆర్టీసీకార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందన్నారు. వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి, ఎన్నికల నిర్వహించి, ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చొక్కాలను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని,అటువంటి విధానాలను సమీక్షించుకుని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని సూచించారు. ఒక వేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు దానికి వ్యతిరేకంగా పోరాడుతారని హెచ్చరించారు. సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3 వేల ఎకరాలను ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సీపీఐ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం 25 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. పరికి చెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రా అధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని, ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామన్నారు. గాజులరామారంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సీపీఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు.మేడ్చల్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ.దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె.లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీ నారాయణ, సహదేవ్, నరేంద్ర ప్రసాద్, ప్రమీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంకు పత్తిపాక యువకులు




**ధర్మపురి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** నెహ్రూ యువ కేంద్రం కరీంనగర్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఐదుగురు యువకులు తిరువనంతపురం కేరళలో జరగబోయే ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఫిబ్రవరి 21వ తేదీ నుండి25వ తేదీ వరకు జరగబోయే ఐదు రోజుల కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రోగ్రాంకు ఎంపికైన ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి చెందిన యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు ముప్పిడి ఆదర్శ ఎంపికయ్యాడు. యువశక్తి యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేని మహేష్,యూత్ అధ్యక్షులు సోను ఉపాధ్యక్షులు ధీరాజ్ రిషి,యువశక్తి యూత్ సభ్యులు పత్తిపాక గ్రామ ప్రజలు ఆదర్శకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శివాజీ పోరాట పటిమను యువత అలవరచు కోవాలి



**చిలుకానగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమను యువత అలవర్చుకోవాలని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. చిల్కానగర్ శివాజీ సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన మార్కండేయ టెంపుల్ వద్ద యు నవోదయ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,బాలేందర్ షాప్ వద్ద, ఏర్పాటు చేసిన శివాజీ మహారాజు జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత దేశ గొప్ప యోధుడని ధైర్యం, ధర్మం ,శక్తి ,చతురతతో ఒక శక్తివంతమైన సామ్రాజ్యాన్ని నిర్మించి మొఘల్ సామ్రాజ్యం , ఆదిలార్షిలు లాంటి శత్రువులతో పోరాడుతూ హైందవ స్వరాజ్యం నా జన్మ హక్కు అని నినాదం ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు అమృత్ రావు, వెంకట్ రెడ్డి, వీర, మల్లేష్ అడ్వకేట్ బాల మల్లేష్, శివశంకర్, సోమరాజు విజయరాజు రాజు ,నరేష్ రాధాకృష్ణ ,చందు ,మోహన్, సురేష్, చంద్రకాంత్, అభిషేక్ సాయి ,నరసింహా, శివాజీ సేన యూత్ అసోసియేషన్ సభ్యులు రమేష్, కృష్ణారెడ్డి, కిరణ్, బాలకిషన్, వినోద్, శరత్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, బాలేందర్ ముదిరాజ్, పుష్పరాజ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి నిధులు ఏవి..?




- ప్రజలకు కష్టాలు, కార్పొరేట్లకు ఉద్దీపన పథకాలు
- ప్రజల కొనుగోలు శక్తి పెంచే ప్రతిపాదనలు లేవు
- దేశాన్ని అన్ని రంగాల్లో తిరోగమనం పట్టించిన బడ్జెట్
- కేంద్ర బడ్జెట్ పై సిపిఎం సదస్సు

**కడప, ఫిబ్రవరి 28 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కమిటీ కార్యాలయంలో, 2025 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై వామపక్షాల సదస్సు కు సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్సును ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ వికసిత్ భారత్ అంటూ బూటకపు మాటలు చెప్తుంటే, రాష్ట్రంలో బాబు విలవిల ఆంధ్ర అంటున్నారని ఎద్దేవా చేశారు. 2025 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ వారం రోజుల్లో పెట్టబోతున్నారని, ఈ బడ్జెట్లో వెనుకబడిన



ప్రాంతమైన రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి, పంట కాలవల నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. బాబు తరచూ రాష్ట్రంలో మాది ఎన్డీఏ కూటమి అని పదేపదే చెప్తున్నప్పటికీ, కేంద్రం నుండి గత పది సంవత్సరాలుగా విభజన చట్టం హామీలు అమలుకు గాని, రాజధాని, పోలవరం నిర్మాణానికి గానీ కేంద్రం నుండి గ్రాంట్ రూపంలో ఒక్క రూపాయి కూడా తెచ్చుకోలేకపోయారని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఉత్పాదకరంగంలో పెట్టుబడులు పెట్టటం మరచిపోయిందని, అనుత్పాదక రంగంలో పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని అన్నారు. విశాఖ రైల్వే జోన్ విభజన చట్టంలో ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పక్క రాష్ట్రం ఒరిస్సాకు ఇస్తుంటే బాబు ఎన్డీఏ గవర్నమెంట్ అడగలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉందని గుర్తు చేశారు. గండికోట, మైలవరం, చిత్రావతి, సర్వరాయ సాగర్, వామికొండ, బ్రహ్మ సాగర్, వెలుగొండ, తదితర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా 100 టీఎంసీలు నిలువకు అవకాశం ఉన్నా, పాలకుల నిర్లక్ష్యం కారణంగా నీరు లేక విలవిల పోతున్నాయని వారు తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచే ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ 2025 బడ్జెట్లో లేవన్నారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రభుత్వ ఖర్చుల్లో కోతలు పెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, వి.అన్వేష్, సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్.న్యూ డెమోక్రసీ), సిపిఐ (ఎం.ఎల్.లిబరేషన్), ఆర్.ఎస్.పి.ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పీఆర్సీతో సహా..

# ఏ సమస్యనూ పరిష్కరించలేని అసమర్థ కాంగ్రెస్

- తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యోగులు అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చింది
- జీపీఎఫ్ లో దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా వేధిస్తోంది
- డీఏలు, జీపీఎఫ్, మెడికల్, గ్రాట్యుటీ పేరిట రూ.8,200 కోట్ల బకాయిలు
- రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ కోసం రూ.11 వేల కోట్లు చెల్లించలేని దుస్థితి
- మీ కోసం కొట్లాడేందుకు మల్క కొమురయ్యను గెలిపించండి
- రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఈ రోజు జీతభత్యాలు, సమస్యల పరిష్కారం కోసం అడుక్కునే దుస్థితి ఎందుకొచ్చిందో ఆలోచించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. డీఏలు, పెండింగ్ బిల్లులతో పాటు జీపీఎఫ్ దాచుకున్న సొమ్మును కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వేధిస్తోందని మండిపడ్డారు. బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్యకు మద్దతుగా నిర్వహించిన అధ్యాపక, ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి





సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఉద్యోగులు సహా ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదన్నారు. ప్రభుత్వంలోనూ లుకలుకలు మొదలయ్యాయని, సొంత పార్టీ ఎమ్మెల్యేలు అసమ్మతి పేరుతో రహస్య సమావేశాలు నిర్వహించుకుంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై త్వరలోనే అనర్హత వేటు పడటం తథ్యమన్నారు. ఎప్పుడు ఉప ఎన్నికలు వచ్చినా 7 సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. తెలంగాణ సాధనలో రాజకీయ పార్టీల పాత్ర ఎంత ఉందో ఉద్యోగ, ఉపాధ్యాయుల పాత్ర అంతకంటే ఎక్కువే ఉందన్నారు. మరి మీరు ఇంత త్యాగం చేసి తెగించి కొట్లాడి తెలంగాణ సాధించుకుంటే కష్టాలు, కన్నీళ్లు, బాధలు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు.తెలంగాణ సాధించుకున్నందుకు సంబురపడాలో జీతభత్యాలు, మెడికల్ బిల్లులు, జీపీఎఫ్, గ్రాట్యూటీ బిల్స్ కోసం అడుక్కునే పరిస్థితి వచ్చిందని బాధపడాలో తెలియడం లేదని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా ఉద్యోగులకు డీఏ లిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. 4 డీఏలు పెండింగ్ లో పెట్టిందని,ఆఖరికి జీతం పైసల్లోంచి దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరని బండి సంజయ్ ఆరోపించారు. పెండింగ్ డీఏలు, జీపీఎఫ్ బకాయిలు, మెడికల్ బిల్లులు, గ్రాట్యుటీ పెన్షన్ బకాయిలు మొత్తం కలిపితే ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 8 వేల 200 కోట్లు బాకీ పడ్డదని పేర్కొన్నారు. కేబినెట్ లోని నలుగురు మంత్రులకు సంబంధించిన బిల్లులన్నీ క్లియర్ అవుతున్నయని, 15 శాతం కమీషన్ ఇస్తే కాంట్రాక్టర్ల బిల్లులు కూడా చెల్లిస్తున్నరని తెలిపారు. కానీ ఉద్యోగులు దాచుకున్న సొమ్మును ఇవ్వకుండా సతాయిస్తున్నరని తెలిపారు. మీకోసం బీజేపీ పోరాటం చేస్తుందని, మీ హక్కుల కోసం తపస్ తప్ప ఇప్పుడున్న ఏ సంఘమూ ముందుకు రాలేదన్నారు. ఈ క్రమంలో బిజెపి తెగించి కొట్లాడిందని, ఫస్ట్ నాడు జీతమొచ్చేలా చేసిందని గుర్తు చేశారు. మీ బదిలీలు, ప్రమోషన్ల కోసం బిజెపి లాఠీదెబ్బలు తిని సాధించిందని 317 జీవోతో చెట్టుకొకరు పుట్టకొకరై ఆత్మహత్యలకు పాల్పడుతుంటే కాషాయ జెండా మీకు అండగా ఉండి భరోసా కల్పించిందన్నారు. మీకోసం కొట్లాడినోళ్లను కాదని, ఏనాడూ మిమ్ముల్ని పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తారా అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని గెలిపిస్తే మీకేం న్యాయం జరిగిందని, పదవుల కోసం పెదవులు మూసుకుని మీ జీవితాలను గాలికొదిలేసిందెవరో ఆలోచించండని బండి సంజయ్ కోరారు.బీసీ కులగణన పేరుతో ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీలకు నష్టం చేస్తోందని,బీసీ జనాభాను తగ్గించే కుట్ర చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ మోస పూరిత విధానాలకు గుణ పాఠం చెప్పే టైం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడు మీకొచ్చిందని,మీకోసం పోరాడుతూ హిందూ భావజాలమున్న బీజేపీకి మద్దతు ఇవ్వాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు. మీ నిర్ణయం కోసం తెలంగాణ సమాజం ఎదురు చూస్తోందని,మీకోసం కొట్లాడిన బీజేపీ కార్యకర్తలంతా మీ తీర్పు కోసం ఎదురు చూస్తున్నరని తెలిపారు.ఎమ్మెల్సీ ఓట్ల కోసం మీ దగ్గరకు వచ్చే కాంగ్రెస్ నేతలను గల్లా పట్టుకుని నిలదీయాలని కోరారు. 4 వేల నిరుద్యోగ భ్రుతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, 5 లక్షల భరోసా కార్డు, మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు 2500, ఉద్యోగులకు 5 డీఏలు, రెండో పీఆర్సీ, ఓల్డ్ పెన్షన్ స్కీం, జీపీఎఫ్ లో దాచుకున్న పైసలు, రిటైర్డ్ ఉద్యోగుల బెన్ ఫిట్స్ ఏమైనయని నిలదీయాలన్నారు.

## చిన్నారులతో ముచ్చటించిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ఉత్తరప్రదేశ్లోని రాయ్ బరేలిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటించారు. ఇందులో భాగంగా జ్వాలా స్వీట్స్ అనే బేకరీలోకి వెళ్లారు. అక్కడ టీ, స్నాక్స్ తిన్నారు. బేకరీలోని చిన్నారులతో ముచ్చటించారు.

## ముగిసిన పోలీస్ కమిషనరేట రిజర్వ్ రిజర్వు వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమం



**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మీనారాయణ. ప్రతీ సంవత్సరం ఆర్మ్డ్ రిజర్వు పోలీసులకు శిక్షణలో భాగంగా నిర్వహించే వార్షిక మొబిలైసెషన్ కార్యక్రమం గురువారంనాడు ముగిసింది. డిమొబిలైసెషన్ కార్యక్రమ పరేడ్ గురువారంనాడు కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించారు. సాయుధ బలగాల పోలీసులు ఈ పరేడ్ నందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తినపుడు వాటిని అదుపు చేయుటకు ముఖ్యంగా ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల సేవలు వినియోగించుకుంటామన్నారు. ఈ మొబిలైసెషన్ లో భాగంగా సాయుధ బలగాల పోలీసులకు, విధులకు సంబందించిన ఆర్మ్ డ్రిల్, వెపన్ డ్రిల్, పరేడ్, మాబ్ ఆపరేషన్, వెపన్ ఫైరింగ్ మొదలగు అన్నీ అంశాల్లో 20 రోజుల పాటు శిక్షణ అందించామన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విధుల్లో కనబరుస్తూ మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ముగింపు సందర్భంగా డిమొబిలైసెషన్ పరేడ్ నిర్వహించామని, ఈ కార్యక్రమం ముగిసిందని డీసీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్లు రజనీకాంత్, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సురేష్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## పోచారంలో అక్రమ కట్టడాలపై సిపిఎం దీక్ష

**ఘట్కేసర్, ఫిబ్రవరి 20, (నిఘా న్యూస్):** అక్రమ కట్టడాలపై సిపిఎం పార్టీ రెండు రోజులపాటు పోచారం మున్సిపాలిటీ కార్యాలయం ముందు దీక్ష చేయనున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చింతల యాదయ్య తెలిపారు. గురువారం ఘట్కేసర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ఎన్ సబిత అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోచారం మున్సిపల్ పరిసర ప్రాంతాలలో అనేక ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇండ్ల నిర్మాణంలో చాలా అవకతౌకలు జరుగుతున్నా పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు ఉన్నారని, ఉదాహరణకు జోడిమెట్ల వెంకటాపురం చెరువు పక్కన బఫర్ జోన్లో బహుళ అంతస్తుల భవనాలు మరియు వెంకటాపురం రోడ్డు పక్కన నుండి వెళ్తుంటే ఎఫ్ టి ల్ అనేక ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అదేవిధంగా కొర్రెముల, వెంకటాపురం గ్రామాలలో జి ప్లస్ వన్(జీ+1) పర్మిషన్ తీసుకొని జి ప్లస్ త్రీ(G+3) నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన వివరించారు. మామూలుగా ఇంటి పర్మిషన్ తీసుకొని సెల్లార్‌కు పర్మిషన్ లేకుండా సెల్లార్ తీస్తున్నారని విమర్శించారు. సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని, కొన్ని రేకుల షెడ్డులు వేసుకొని పర్మిషన్ లేకుండ నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. కాచవాని సింగారంలోని ముత్వల్లిగూడెంలో పర్మిషన్ లేకుండా ఒక ఫంక్షన్ హాల్ నిర్మాణం చేపడుతున్నారు ఇంత జరుగుతున్న పోచారం మున్సిపల్ కమిషనర్ చూసి చూడనట్లుగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఘట్కేసర్ సిపిఎం మండల కమిటీ అక్రమ నిర్మాణాలపై పోచారం మున్సిపాలిటీ ఆఫీస్ ముందు రెండు రోజుల దీక్ష చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కడమంచి యాదగిరి, కొయ్యడ చంద్రమోహన్, జి.నాగమణి, కే.అలివేల, చల్లగొండ అరుణ, బి.సునీత, దేవి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజల కలకలం




**కరీంనగర్‌రూరల్, ఫిబ్రవరి 19 (నిఘా న్యూస్):** స్మార్ట్ సిటీ అయిన కరీంనగర్ జిల్లా కేంద్రానికి చాలా దగ్గరగా ఉన్న దుర్షేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షుద్రపూజల కలకలం రేపింది. గురువారం ఉదయం విద్యార్థులు పాఠశాలకు వచ్చేసరికి ప్రధానోపాధ్యాయుడి గది ముందే పసుపు కుంకుమ నిమ్మకాయలతో క్షుద్రపూజలు చేసినట్టు ఆనవాళ్లు కనిపించడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామానికి చెందిన వ్యక్తులే ఈ పని చేసి ఉంటారా లేక ఆకతాయిల పనేనా అని గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఒకవేళ క్షుద్రపూజలు చేసేవారు అయితే రోడ్లపై చేయాల్సింది పోయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గది ముందు చేయడం పట్ల ఎవరో కావాలనే భయభ్రాంతులకు గురి చేయడానికి చేసిన పనే అయ్యుంటుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా క్షుద్రపూజల కలకలం గ్రామంలో గుప్పుమనడంతో విద్యార్థులు, గ్రామస్తులు ఆందోళన చెందారు.

### కార్పొరేట్లు కాంట్రాక్టర్లతో...

# భ్రష్టు పట్టిన రాజకీయాలు

- నియంతృత్వానికి బాటలు వేస్తున్న బిజెపి ఏకపక్ష నిర్ణయాలు
- ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల కమిషన్ నియామకం
- కోర్టు జడ్జిమెంట్ రాకముందే సీఈసీని ఎలా ప్రకటిస్తారు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ




**కరీంనగర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జాతీయ ఎన్నికల కమిషన్ నియమించడం బిజెపి ప్రభుత్వానికి తగదు. కోర్టు జడ్జిమెంట్ ఇవ్వకముందే ఎన్నికల కమిషన్ ను ఎలా నియమిస్తారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సిపిఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైందని అలాంటి ఎన్నికలు నిర్వహించడానికి ఏ ఒక్క పార్టీకి కొమ్ము కాయకుండా సమర్థవంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాల్సిన జాతీయ ఎన్నికల కమిషన్ నియామకంపై బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ఎన్నికల కమిషన్ నియామకం చేయడం అందుకు సంబంధించిన కేసు కోర్టులో ఉండగా ఎలాంటి జడ్జిమెంట్ రాకముందే ఎన్నికల కమిషన్ ను ఏ విధంగా నియమిస్తారని బిజెపి ప్రభుత్వాన్నీ ,ప్రధాని నరేంద్ర మోడీనీ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రశ్నించారు. గురువారం కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. కేంద్ర ఎన్నికల కమిషన్ నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం దీనిపై చర్చించి నిర్ణయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గతంలో ప్రధాన న్యాయ మూర్తినే సెలక్షన్ కమిటీ నుండి తీసివేసిన మోడీ ప్రభుత్వం నియామకానికి సంబంధించిన నియమ నిబంధనలను తుంగలో తొక్కుతుందని, కమిషన్ ఏర్పాటులో ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, ప్రధాన న్యాయమూర్తి ఉండే కమిటీలో చర్చించ కుండా ఏకపక్షంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసి జ్ఞానేశ్వర్ ను నియమించడం బిజెపికి తగదని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కోర్టులో కేసు విచారణ జరుగుతూ జడ్జిమెంట్ రాకుండానే కమిషన్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం కాదని చాడ అన్నారు. మోడీ 11 సంవత్సరాల పరిపాలన చూస్తుంటే ప్రజాస్వామ్య విలువలను మంట కలుపుతూ, నియంతృత్వ వ్యవస్థకు కుట్రలు పన్నుతున్నాడని, పెట్టుబడిదారులు,కార్పొరేట్ శక్తులు,కాంట్రాక్టర్లు దేశ రాజకీయాల్లోకి రావడం మూలంగా రాజకీయ వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టి పోతుందనీ, దేశంలో అనేకమంది ఎమ్మెల్యేలు,ఎంపీలు, ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న నేతలు నేరారోపణలు ఎదుర్కొంటున్నారని, వారిపై విచారణ జరుగుతుందని, ఏళ్ల తరబడి విచారణ జరగకుండా త్వరిత గతిన పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెప్పిందని, నేరారోపణలు ఎదుర్కొంటున్న వారే మంత్రులుగా ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించడం దురదృష్టకర మన్నారు. 70 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో నేటికీ కూడు గుడ్డ నీడ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలం చెందారని, రాజ్యాంగానికి భిన్నంగా ప్రజల హక్కులు హరించబడడం దారుణమన్నారు.

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల**

గణనను స్వాగ తిస్తున్నామని ఇదే తరహాలో దేశ వ్యాప్తంగా కులగ జరగాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని కుల గణన దేశవ్యాప్తంగా జరిగితే వెనుకబడిన వర్గాల వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ పార్టీ మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష పార్టీ లేకుండా చేయాలనే కుట్రతో ఆనాడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకొని తప్పు చేశారని నేడు అదే అంశంపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతిక హక్కు లేదని, పార్టీలు మారిన వారిపై స్పీకర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. కమ్యూనిస్టులపై కేసీఆర్ మాట్లాడడం అంటే సూర్యునిపై ఉమ్మినట్టేనని అది తిరిగి మీ మీదకే వస్తుందని ఇది గుర్తుపెట్టుకొని కెసిఆర్ వ్యవహరించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బామండ్ల పెల్లి యుగేందర్,న్యాలపట్ల రాజు, బోనగిరి మహేందర్,నాయకులు మామిడిపెల్లి హేమంత్ కుమార్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని... కబ్జాదారులకు అప్పగించిన రెవెన్యూ శాఖ

- పోచారంలోని మహేంద్ర హిల్స్ లో రెండెకరాల స్థలం కబ్జా
- ప్రభుత్వ స్థలమని దళితుల భూములకు నోటీసులు
- కబ్జాల రికవరీ చేతగాని రెవెన్యూ అధికారులు
- పేదల ప్రాణాలు తీసేందుకు సిద్ధమవుతున్నారు
- పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్ గౌడ్



**ఘట్కేసర్, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ భూమిని రక్షించాలని తెలంగాణ కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి, పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్ గురువారం ఘట్కేసర్ తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని మహీంద్రా హిల్స్ కాలనీలో సర్వేనెంబర్ 14 లో ఐదు ఎకరాల 21 గుంటల భూమి ఉండగా దాంట్లో రెండు ఎకరాల 21 గుంటల భూమి కబ్జాకు గురైందని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్న అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకొని ఐదు ఎకరాల 21 భూమికి చుట్టూ హద్దులు ఏర్పాటు చేయక పోగా అమాయకుల ప్లాట్లల్లోకి జరిగి ఇదే ప్రభుత్వ స్థలమని అనడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయక ప్రజలు చనిపోయే పరిస్థితి ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే నంబరు 14 లో 5 ఎకరాలు 21 గుంటల భూమి ఉండగా ఆ భూమికి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆధీనంలో తీసుకోవాల్సింది పోయి. కబ్జాదారుల నుండి భూమిని వెలికితీయలేక దళితుల ప్లాట్లలోకి జరిగి ఇదే ప్రభుత్వ భూమి అని నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఏదేమైనా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన బాధ్యత తన వంతు బాధ్యతగా తీసుకొని గత కొంతకాలంగా పోరాటం చేస్తున్నానని, ఇంతవరకు రెవిన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విచార కరమన్నారు.

## 1.08 కోట్ల రుద్రాక్షలతో మహా శివలింగం

**మహాశివరాత్రికి ప్రత్యేకంగా ఏర్పాటు**
**జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకుడు మహేశ్వర సిద్దాంతి**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** మహాశివరాత్రి సందర్భంగా శ్రీ జ్యోతిర్ వాస్తు విద్యాపీఠం అత్యంత ప్రత్యేకమైన 1.08 కోట్ల రుద్రాక్షలతో నిర్మితమైన శివలింగాన్ని ప్రతిష్టించనుందని, సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి పేర్కొన్నారు. సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాధి గ్రామ ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, 18.50 అడుగుల ఎత్తైన శివలింగాన్ని విద్యాపీఠం ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ అద్వితీయ రుద్రాక్ష శివలింగం ఫిబ్రవరి 23న ఆశ్రమంలో ఆవిష్కరించనున్నామన్నారు.

మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకం శివ భక్తులు చెప్పట్టనున్నారని తెలిపారు. మహాశివరాత్రి రోజున భక్తులకు ఈ పవిత్ర రుద్రాక్ష శివలింగానికి అభిషేకం చేసే అరుదైన అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరం 18అడుగుల భస్మ శివలింగాన్ని విద్యాపీఠం ప్రతిష్టించిన విషయం ఆయన గుర్తు చేశారు.ప్రపంచంలోనే తొలిసారిగా రుద్రాక్షలతో శివలింగం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంత భారీ శివలింగం పూర్తిగా రుద్రాక్షలతో నిర్మించడం ప్రపంచంలో ఇదే ప్రథమం అని తెలిపారు. ప్రతి సంవత్సరం విద్యాపీఠం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు భిన్నమైన రూపంలో శివతత్వాన్ని దర్శనమివ్వాలని ప్రయత్నిస్తోంది అన్నారు. భక్తులు ఈ మహత్తర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ పకార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు టోపాజీ అనంత కిషన్, ప్రశాంత్ కుమార్, ధర్మ సంజయ్ కుమార్, కృష్ణ మూర్తి, రాము, విఠల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో మైనర్ బాలికపై లైంగిక దాడి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రజలను కాపాడటం కోసం గట్టి నిఘా వ్యవస్థ ఉందని రాష్ట్ర ముఖ్యంమంత్రి రేవంత్ రెడ్డి తెలువుతున్నారు. కానీ రాష్టం లో నిఘా వ్యవస్థ లోపం వల్ల నేరాలు పెరిగి పోతున్నవని అనడటం సందేహం లేదు.సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ కు అతి సమీపంలో ఉన్న పసల్ వాది గ్రామ సమీపంలో ఉన్న బెడ్ రూమ్ వద్ద రాత్రి 10 గంటల సమయంలో ఓ మైనర్ బాలికపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన గురువారం రాత్రి 10 గంటల సమయంలో జరుగటం గ్రామంలో హాట్ టాపిక్ మారింది.సంగారెడ్డి ఫసల్వాది గ్రామ కూత వేటు సమీపంలో ఉ%శీ%ది.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం పరిధిలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సాయంత్రం ఇంటి బయట ఆడుకుంటున్న ఓ ఎనిమిది ఏళ్ల వయసు గల చిన్నారిని గుర్తు తెలియని ఇద్దరు యువకులు మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి మద్యం మత్తులో లైంగిక దాడికి పాల్పడ్డారు.చిన్నారికి తీవ్ర రక్తస్రావమై అరవడంతో సమీపంలో ఉన్న స్థానికులు వెళ్లి నిందితుల్లో ఒకడిని పట్టుకుని చితకబాదారు. మరో నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. వెంటనే ఆమెను చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## చెరువులో మునిగి యువకుడి మృతి



కీసర, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్) కీసర పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన తీవ్ర కలకలం లేపింది. వివరాల్లోకి వెళితే కీసర పోలీసులు తెలిపిన ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నానికి చెందిన సూర్యదేవ్ ఓబ్బిలినేని (26) తన పుట్టినరోజు సందర్భంగా చిన్ననాటి స్నేహితులను కలవడానికి హైదరాబాద్ వచ్చాడని, ఫిబ్రవరి 19న రాత్రి గచ్చిబౌలిలో బర్త్‌డే వేడుకలు జరుపుకున్న తర్వాత, తెల్లవారుజామున 1 గంట నుంచి 2 గంటల మధ్య తన స్నేహితులు దినేష్, కాలేషా, లోహిత్, తేజలతో కలిసి కీసర మండలంలోని యాదగిరిపల్లి గండి చెరువు వద్దకు చేరుకున్నారని తెలిపారు. అలసట కారణంగా కొంతసేపు అక్కడే గడిపిన యువకులు, ఉదయం 4 గంటల నుంచి 4 గంటల 30 నిముషాలకు మధ్య చెరువులోకి దిగారని, అయితే ప్రమాదవశాత్తుగా సూర్యదేవ్ నీటిలో మునిగి మృతిచెందాడని తెలిపారు. సంఘటన స్థలంకు వచ్చిన కీసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచేసింది. మరింత సమాచారం కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## సాగర్ కాలువలో హెూంగార్డ్ మృతదేహం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 20(నిఘా న్యూస్):** ఈతకు వెళ్లి ప్రమాద వశాత్తు సాగర్ కాలువలో పడి హెూంగార్డు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేలకొండపల్లి డిగ్రీ కాలేజ్ సమీపంలోని మినీ హైడల్ పవర్ ప్రాజెక్టు వద్ద అటుగా వెళ్లిన స్థానికులు కాలువలో మృతదేహాన్ని గురువారం గుర్తించారు. పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు గంట నరేష్ (36) గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదవశాత్తూ జరిగిందా మరేదైనా కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

### త్రాగడానికి నీళ్లు అడిగినందుకు...

# బందార్లపల్లి మహిళలపై అక్రమ కేసులు

- అధికారులు హైకోర్టులో సమాధానం చెప్పాలి
- తిరుపతి మాజీ మున్సిపల్ మేయర్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- మాజీ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, ఫిబ్రవరి 20 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో పర్యటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజల బాధలు వింటూ. వారిని ఓదారుస్తూ అందరికీ అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ పార్టీ నాయకులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ, మీకు అండగా నేనుంటాను అన్న భరోసా కల్పిస్తూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పర్యటన గురువారం సాగింది. పాకాల మండలం దామలచెరువు పంచాయతీ బందార్లపల్లిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్థానిక వైఎస్ఆర్ సీపీ నేత హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పర్యటించారు. గ్రామంలో బెంచీలకు పసుపు రంగులు వేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అడ్డుకున్న వారిపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు.మహిళలపై కూడా కేసులు బనాయించారని అన్నారు.కుమారస్వామి రెడ్డి,తులసి రెడ్డి,విష్ణు రెడ్డి,కరుణాకర్ రెడ్డి,నరేష్ రెడ్డి,భరత్ రెడ్డి,పార్థు రెడ్డి,రోజా,నిరోషా,వాసురెడ్డిలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడి నేనున్నానంటూ మనో ధైర్యం తెలిపి భరోసా ఇచ్చారు.గానుగపెంట పంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ రవి పాల సేకరణ కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి కాల్చివేశారు.ఆ విషయం తెలుసుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మొగరాల డివిజన్ అధ్యక్షుడు మొగరాల హరిప్రసాద్ రెడ్డి,యతీష్ రెడ్డి,గిరిధర్ రెడ్డి,కపిల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అక్కడకు చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం పలువురు గ్రామ పెద్దలు మోహిత్ రెడ్డితో మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఇలాంటి అరాచకాలు చూడలేదని,పల్లెల్లో ఇది మంచిది కాదన్నారు. గత పదేళ్లు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎమ్మెల్యేగా వున్నప్పటికీ ఎక్కడా ఇలాంటి దాడులు జరగలేదన్నారు.అనంతరం గానుగపెంట సర్పంచ్ భాగ్యలక్ష్మి చెక్ పవర్ రద్దు చేయడానికి అధికారులపై అధికార పార్టీ నేతలు ఒత్తిడి తీసుకురావడంతో బుధవారం ఆ గ్రామంలోకి డివిజనల్ పంచాయతీ అధికారి వెళ్లి విచారణ చేయడం తదితర అంశాలపై మోహిత్ రెడ్డితో చర్చించారు.రాజ్యాంగ బద్ధంగా సర్పంచ్ అయిన భాగ్యలక్ష్మి ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అకారణంగా చెక్ పవర్ రద్దు చేసే హక్కు ఎవ్వరికీ లేదని,దానిపై హైకోర్టులో సవాల్ చేసుకుందామని ధైర్యం కల్పించారు. అనంతరం ఆ గ్రామంలో చెవిరెడ్డి వేసిన సిమెంటు బెంచీలకు పసుపు రంగులు పూయడాన్ని తప్పు పట్టిన గ్రామస్తులు అడ్డుకున్నందుకు పాల సేకరణ కేంద్రాన్ని కాల్చివేశారన్నారు. గ్రామస్తుల మాటలు పూర్తిగా విన్న తరువాత ఖచ్చితంగా ఇలాంటి దుర్మార్గపు పనులు చేస్తున్న వారికి దేవుడు శిక్ష వేస్తాడని,ప్రజలను భయపెట్టడం నాయకత్వం అనిపించుకోదన్నారు.

**హైకోర్టులో సమాధానం చెప్పాలి : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

జగనన్న ప్రభుత్వంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా నిధులతో తయారు చేయించిన సిమెంటు బెంచీలకు అధికార పార్టీ రంగులు వేస్తారా.? హైకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా అనుమతులు ఇచ్చిన అధికారులు అంతా హైకోర్టులో సమాధానం చెప్పాలి. గ్రామాల్లో ప్రజలు ఎదురు తిరిగితే పోలీసులను పెట్టి భయపెడతారా. ఎంత మందిపై కేసులు పెడతారు.ఎంత మందిని జైలులో వేస్తారు. ఈ రోజు తప్పు చేస్తున్న ప్రతి అధికారి భవిష్యత్తులో బాధపడే రోజు వస్తుంది. అప్పటి వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఓపికగా పోరాడాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ధైర్యం చెప్పారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com